




నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 26, సెప్టెంబర్ 2025


చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్)- మండలాలతోపాటు జిల్లాలో ఆర్ఎంపీల వైద్యం హద్దులు మీరుతున్నాయి. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ప్రొఫెషనల్ వైద్యులుగా మారి చికిత్స అందిస్తున్నారు. మెడిసిన్ చదివిన వారు ఇస్తున్న మందుల గోలీల కంటే కొందరు ఆర్ఎంపీలు ఇస్తున్న యాంటీబయటిక్స్ ఎక్కువ. వీరిపై ప్రజలకు ఉన్న గుడ్డి నమ్మకమే కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెస్తుంది. జ్వరం వచ్చిన, అనారోగ్యం పాలైన రెండు ఇంజక్షన్లు వేసి అవసరం లేకున్నా సెలైన్లు తోపాటు, యాంటీబయోటిక్స్ అంటగట్టి అందిన కాడికి లాగుతున్నారు. కేవలం ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం కావలసిన ఆర్ఎంపీలు నర్సింగ్ హెూమ్ తరహాలో బెడ్లు వేసి మరీ ట్రీట్మెంట్ చేస్తున్నారు.



2 లో..

# హద్దులు మీరుతున్న ఆర్ఎంపీ వైద్యం


- విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ వినియోగం
- ప్రొఫెషనల్ వైద్యులుగా మారుతున్న ఆర్ఎంపీ డాక్టర్లు
- ప్రవేట్ ఆసుపత్రులతో కమిషన్ దందా
- పట్టించుకోని అధికారులు

## ముగిసిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు

జాతీయ కార్యవర్గ సభ్యులుగా మరోసారి కూనంనేని ఎన్నిక

జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సాబీర్ పాషా తొలిసారి ఎంపిక

హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు





2 లో..

# స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)– స్వచ్ఛత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడు నిరంతరం ఆచరించాల్సిన బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పరిశుభ్రతా కార్యక్రమాలు సమాజంలో నిత్యకృత్యంగా కొనసాగితేనే ఆరోగ్యవంతమైన, శుభ్రమైన, పచ్చదనంతో కూడిన వాతావరణం ఏర్పడుతుందని ఆయన పౌరులకు పిలుపునిచ్చారు.



2 లో..

## నేటి నుంచి మద్యం దుకాణాల టెండర్లు అక్టోబర్ 23న డ్రా

- ఒక్కో దరఖాస్తుకు టెండర్ రుసుము రూ.3లక్షలు
- మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్ల కేటాయింపు



2 లో..

## సర్వీస్ నౌ ఏఐ సమ్మిట్ కు యస్.బి.ఐ.టి. విద్యార్థులు




6 లో..

# భూములు ఇచ్చిన రైతన్నలను ఇబ్బంది పెట్టొద్దు

### మంత్రి పొంగులేటి

- గ్రీన్ ఫీల్డ్ హైవే పక్క పొలాలను పరిశీలించిన మంత్రి పొంగులేటి
- హైవే ప్రక్కన అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలి.
- సమస్యల పరిష్కారం తర్వాతే కాంట్రాక్టర్కి కంప్లీషన్ సర్టిఫికెట్ జారీ
- హైవే అధికారులకు మంత్రి ఆదేశం.

2 లో..

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... గ్రీన్ ఫీల్డ్ హైవే కి భూమిని ఇచ్చిన రైతులను ఇబ్బందిలకు గురిచేయడం అర్థంలేని పనని రైతన్నలు కోరుతున్న కోరికలు అత్యాశలు కావని  తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.  రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గ  పర్యటనలో భాగంగా గురువారం పెనుబల్లిమండలంలో పర్యటించారు.



సూర్య
శుక్రవారం 26, సెప్టెంబర్ 2025

# హద్దులు మీరుతున్న ఆర్ఎంపీ వైద్యం



**– విచ్చలవిడిగా యాంటీబయటిక్స్ వినియోగం**

గతంలో వైద్యాధికారులు ప్రాథమిక చికిత్స కేంద్రాలలో తనిఖీలు చేసి పరిమితికి మించి అధిక డోసు ఇస్తున్న కొన్ని కేంద్రాలను గుర్తించి నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అయినా మారని కొందరు ఆర్ఎంపీలు యాంటీబయాటిక్ తో పాటు ,స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు. స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను గ్రామాల్లో ఆర్ఎంపీలు రిఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. కొందరు ఆర్ఎంపీలు అర్హత లేకున్నా ఇష్టం వచ్చినట్లు మందులు రాయటం తోపాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లు ఇస్తున్నారు. ఆర్ఎంపీల వద్దకు వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిమానాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొందరు ఆర్ఎంపీలు, పీఎంపీలు క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాపులు, పాథాలజి ల్యాబ్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు.

**– ప్రవేట్ ఆసుపత్రులతో కమిషన్ దందాలు**

కొందరు ఆర్ఎంపీలు ఖమ్మం,కొత్తగూడెం, హైదరాబాద్ వంటి నగరాల్లోని ప్రవేట్ ఆసుపత్రులతో కుమ్మక్కై ఆసుపత్రుల ఏజెంట్లుగా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్ రక్త పరీక్ష లాబ్ తో కుమ్మక్కై ప్రజల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నారు. ప్రథమ చికిత్స కోసం వచ్చిన వారికి లేని రోగాన్ని అంటగట్టి తాము ఏజెంట్ గా పనిచేస్తున్న ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లాలని సూచిస్తున్నారు. సదరు ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకులు రోగం చిన్నదే అయినా ఆ భయాన్ని పెద్దగా చూపి లక్షల్లో గుంజుతున్నారు. ఏజెంట్లకు ఒక పేషంటు రిఫర్ చేస్తే రోగాన్ని బట్టి 40 నుంచి 50% కమిషన్ ఇస్తున్నారు. అర్హతకు మించి వైద్యం చేస్తున్న ఇలాంటి ఆర్ఎంపీలు, పీఎంపీలు పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా నిబంధనను అతిక్రమించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు పీఎంపీలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పలువురు కోరుతున్నారు.

# భూములు ఇచ్చిన రైతన్నలను ఇబ్బంది పెట్టొద్దు రైతన్న కోరికలు అత్యాశ కాదు



గ్రీన్ ఫీల్డ్ హైవేకి భూములు ఇచ్చిన రైతులు హైవే నిర్మాణ పనుల వల్ల తమ పొలాల్లోకి వెళ్లే దారులు మూసుకుపోయాయని చిన్న చిన్న బ్రిడ్జిలు కట్టడం ద్వారా పొలం పనులకు ఉపయోగించే యంత్ర పరికరాలు వెళ్లేందుకు రోడ్డు లేక ఇబ్బందికి గురవుతున్నామని నిరసన ధర్నా చేపట్టి అధికారుల, ప్రభుత్వానికి తమ సమస్యలను ఎమ్మెల్యే, మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్య పరిష్కరించేందుకు మంత్రి పొంగులేటి కుప్పెనకుంట్లలోని హైవే వద్ద రైతులతో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 99 శాతం అయినా 999 శాతం పనులు అయిపోయిందని పేపర్లో చూపించినది మాత్రం ఏదీ కాదని అన్ని రకాల సమస్యలు పరిష్కారం తర్వాతే కంప్లేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని లేనిచో అందరూ ఇబ్బంది పడతారని హెచ్చరించారు. గ్రీన్ ఫీల్డ్ అంటేనే పచ్చని పొలాల మధ్య వెళ్లే రహదారి అని అన్నారు. ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన ఇబ్బందులకు పెట్టొద్దని సూచించారు. రైతు పొలం మధ్యలో వెళ్లిన గ్రీన్ ఫీల్డ్ హైవే కి అటు ఇటు మిగిలిన పొలాలు ముంపుకు గురికాకుండా పల్లాలు మెరకలు సరిచేసి సహజ సిద్ధంగా మీరు అందేటట్లు ఏర్పాటు చేయాలని వర్షాకాలంలో ఐదు కిలోమీటర్ల పరిధిలో ఒక అధికారిని నియమించి పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బంది కలగకుండా హైవే అథారిటీ చూసుకోవాలని అన్నారు. రైతన్నలు కోరుకునేది అత్యాశ కాదని మంత్రి పొంగులేటి అభిప్రాయపడ్డారు. పొలాలకు వెళ్లే మామూలు దారి అడుగుతున్నారని ఇబ్బంది పెట్టొద్దని అన్నారు. నిర్మాణ పనుల్లో వైరా సత్తుపల్లి నియోజకవర్గాల్లో అనేక రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని పరమత్తులు చేపట్టాలని హైవే అధికారులను ఆదేశించారు. రోడ్డు ఒకపక్క10 కుంటల లోపు మిగిలిన భూమిని రైతులు వద్దంటే ప్రభుత్వం పాత ధరకు చెల్లిస్తుందని తెలిపారు. వర్షాకాలంలో నీటి వాహానికి ఎదురయ్యే




సమస్యలను రైతులు ముందుగానే గుర్తించి భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వపరంగా హైవే పై అధికారులతో మాట్లాడి రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, కాంగ్రెస్ నేత మట్టా దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, పిఆర్ ఎస్ ఈ జీ. వెంకటరెడ్డి, పెనుబల్లి తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో అన్నపూర్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మద్యం దుకాణాల టెండర్లు... అక్టోబర్ 23న డ్రా

**ఖమ్మం సూర్య ప్రతినిధి న్యూస్**

తెలంగాణలో మద్యం దుకాణాల కాలపరిమితి మరో రెండు నెలల్లో ముగియనుండటంతో, 2025-27 గాను మద్యం దుకాణాల టెండర్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ ను విడుదల చేసింది. ఇక గతంలో ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షలుండగా, ఇప్పుడు దానిని రూ.3లక్షలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాల టెండర్లకు సబంధించిన విధివిధాలను ప్రకటిస్తూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నేటి నుండి మద్యం దుకాణాల టెండర్లకు అబ్కారీ శాఖ అధికారులు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 18 వరకు ఈ దరఖాస్తుల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 23న డ్రా పద్ధతి ద్వారా షాపులను కేటాయించనున్నారు. డ్రాలో షాపులు పొందిన వారు 23, 24 తేదీల్లో మొదటి ఇన్ స్టాల్ మెంట్ ట్యాక్సీని చెల్లించాలని ప్రకటించారు. ఇక మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను కేటాయించారు. ఆరు శ్లాబులుగా విభజించి, మద్యం అమ్మకాలకు లైసెన్స్ లను జారీ చేయనున్నారు. ఈ టెండర్లలో లైసెన్స్ లు పొందిన వారికి డిసెంబర్ 1, 2025 నుండి 30 నవంబర్ 2027 వరకు కాలపరిమితి నిర్ణయించారు.



# ముగిసిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు

కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు గురువారంతో ముగిశాయి. ఈ మహాసభకు భద్రాద్రి జిల్లా నుంచి తొమ్మిదిమంది ప్రతినిధులుగా పాల్గొన్నారు. గురువారం జరిగిన జాతీయ సమితి ఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యులుగా తిరిగి ఎన్నికయ్యారు. జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకి తొలిసారిగా జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిశారు. తిరిగి 2023లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా, రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని కొనసాగుతున్నారు. జాతీయ సమితి సభ్యులుగా తొలిసారిగా ఎన్నికైన సాబీర్ పాషా విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి యువజన నాయకునిగా, కార్మిక ఉద్యమాల్లో తనదైన భూమిక పోషించారు. 1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సవత్సరాలపాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపి రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009-2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శిగా పనిచేసిన ఆయన జిల్లా ఏర్పడిన నాటి నుంచి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయన జాతీయ సమితిసభ్యులుగా ఎంపికకావడం పట్ల పలువురు హర్యంవ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావాజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు

# స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత







భారత ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్రత్యేక శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం ఆవరణలో గడ్డిని, పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రతను కాపాడే దిశగా అందరూ కలసికట్టుగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నుండి సమాజం వరకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి ఇంటి వద్దే చెత్తను వేరు వేరు డబ్బాలలో వేసి సక్రమంగా పారవేయాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయరాదు అని అన్నారు. మురుగు కాలువల్లో చెత్త పడితే నీటి ప్రవాహం ఆగిపోతుంది, దాంతో దోమల పెరుగుదల, పలు రకాల వ్యాధుల వ్యాప్తి జరుగుతుంది కాబట్టి ఈ విషయంపై ప్రతి పౌరుడూ జాగ్రత్తగా ఉండాలి అని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతేనని, సమాజం పరిశుభ్రంగా ఉండేలా అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులతో పాటు విద్యార్థులు, యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే భవిష్యత్ తరాలకు పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన సమాజాన్ని అందించగలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛతకు కట్టుబడి ప్రతిజ్ఞ చేసి, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ముందడుగు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఏడి మైన్స్ దినేష్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఏడి రమేష్, మెప్మా పీడీ రాజేష్, జిల్లా ఉద్యోగులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో ఏసియన్ థియేటర్లో ప్రమాదం

**-ఓజి సినిమా చూస్తుండగా స్పీకర్ బాక్సు లు పడిన వైనం.**
**-ఇద్దరు ప్రేక్షకులకు తీవ్ర గాయాలు...ఆసుపత్రికి తరలింపు**
**-థియేటర్ యజమాన్యం నిర్లక్ష్యం కారణమే...**






భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని ఏషియన్ థియేటర్ లో ఓజి సినిమా ప్రదర్శిస్తుండగా ప్రమాదం జరిగింది. గోడకు అమర్చిన సౌండ్ బాక్స్ పడడంతో ఇద్దరు ప్రేక్షకులకు తీవ్ర గాయాలైయ్యాయి.ఆ ఇద్దరి ప్రేక్షకులను వైద్యం కోసం వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు.మరో వైపు దియేటర్ కుఉన్న సామర్థ్యాన్ని మించి అధిక శాతం ప్రే క్షకులను లోపలికి అనుమతించడంమే కారణం అని కొందరు ప్రేక్షకులు తెలిపారు.యజమాన్యం నిర్లక్ష్యం కారణంగా టికెట్లు కూడా కొనుగోలు చేయకుండానే అనేకులు లోపలికి చొరపడ్డారని దీనితో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని తెలియజేశారు.అసలు ఏషియన్ సినీ థియేటర్ సామర్థ్యం 800 సిట్టింగ్ షీట్లు ఉండగా, 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి పంపించడం గందరగోళం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న పట్టణ సిఐ నాగరాజు తమ సిబ్బందితో హుటా హుటిన థియేటర్ వద్దకు చేరుకొని ప్రేక్షకుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలను అదుపు చేశారు. థియేటర్ యజమాన్యం నిర్లక్ష్యం వీడాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రేక్షకులు డిమాండ్ చేశారు.

# ఆదివాసి పల్లెల్లో గర్భిణీ స్త్రీల కష్టాలు

**-అటవీ శాఖ అభ్యంతరాలతో గిరిజన పల్లెల్లో డోలిమోతలు..**
**-మారుమూల అటవీ పల్లెలకు రహదారుల నిర్మాణం ఎన్నడో...?**





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ మారుమూల ఏజెన్సీ అటవీ ప్రాంతాలలో రహదారుల సౌకర్యం లేక గర్భిణీ మహిళలు ప్రసవ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రుల వద్దకు చేరడానికి పడుతున్న అవస్థలతో పాటు, మార్గమధ్యంలోనే ప్రసవాలు జరగడం లాంటి సంఘటనలు జరగడం గమనార్హం. అటవీశాఖ అధికారుల అభ్యంతరాలతో ఏజెన్సీలోని కొన్ని గ్రామాలకు రహదారులు కలగానే మిగిలిపోతున్నాయా. అంటూ పలువురు ఆదివాసిలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆదివాసి గిరిజనులపై సూర్య ప్రత్యేక కథనం..అటవీశాఖ అధికారుల అభ్యంతరాలతో నేడు మారుమూల అటవీ ప్రాంతాలలో నివసించే గిరిజనులు సరైన రహదారి సౌకర్యం లేక కొట్టుమిట్టాడుతున్నారు. నిత్యవసరాలకు మండల కేంద్రానికి రావాలన్నా, అనారోగ్యం బారిన పడి వైద్య చికిత్స చేయించుకోవాలన్నా వర్షాకాలంలో అంతర్గత రహదారితో బురదలో కాలిబాటను నడుచుకుంటూ అనేక అవస్థలకు గురవుతున్నారు.

**-వర్షాకాలంలో ఆదివాసీలకు ఎన్ని కష్టాలో....**

మండల కేంద్రానికి 35కి.మీ దూరంలో గల అటవీ ప్రాంత గ్రామాలలో నివసించే ఆదివాసీలు వర్షాకాలం వచ్చిందంటే నరకయాతన అనుభవిస్తున్నారు. దేశం సాంకేతికంగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నా మారుమూల అటవీ గ్రామాల్లోని గిరిజనులకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో గుట్ట బాటలపై కాలి బాటన నడుస్తూ ప్రయాణించే పరిస్థితి దాపురించింది. అనేక గ్రామాలకు నేటికి రహదారి సౌకర్యం లేకపోవడం ఆశ్చర్యకరం. వర్షాకాలంలో మారుమూల అటవీ ప్రాంతాలలో నివసించే ఆదివాసి గర్భిణీ మహిళల పరిస్థితి ఆగమ్య గోచరం. గర్భిణీ మహిళలు ప్రసవ వేదన సమయంలో డోలి మోతలు తప్పడం లేదు. అలాగే ఆదివాసీలు అటవీ ఉత్పత్తులను సేకరించి, వాటి అమ్మకం జరిపి, తమకు కావలసిన నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడానికి వర్షాకాలంలో రహదారుల సౌకర్యం లేక బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

-గర్భిణీ మహిళలు డోలీలలోనే ప్రయాణం...

మారుమూల అటవీ గ్రామాలకు రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం నడుం బిగించిన రిజ్వర్ ఫారెస్ట్ అనుమతులు కావాలని అటవీశాఖ అధికారుల అభ్యంతరాలతో అనేక గ్రామాలలోని నివసించే ఆదివాసి మహిళలు గర్భిణీ దాల్చినప్పుడు వర్షాకాలంలో ప్రసవ వేదన సమయంలో పడుతున్న అవస్థలు వర్ణనాతీతమనే చెప్పవచ్చు. వర్షాకాలం వచ్చిందంటే ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన సిబ్బంది, వైద్య అధికారులు మారుమూల అటవీ గ్రామంలోని ఆదివాసి గర్భిణీ మహిళలను ఆసుపత్రికి తరలించడానికి విస్తృత ప్రచారం నిర్వహిస్తారు. కానీ ఆదివాసి గర్భిణీ మహిళలు ప్రసవ సమయం వచ్చేవరకు తమ గ్రామంలోనే నిరక్షరాశులుగా ఉంటారు. ప్రసవ సమయంలో గర్భిణీ మహిళల వేదన చూడలేక రహదారి సౌకర్యం లేక, డోలిమోతలోని పురుషులు కాలిబాటన మోసుకుంటూ రహదారి సౌకర్యం ఉన్నవరకు తీసుకెళ్తారు. గత నెల 7వ తారీఖున జరిగిన సంఘటనే దీనికి ఆళ్లపల్లి మండల పరిధిలోని భూసరాయి గ్రామంలో దారుణం మంత్రాలు చేస్తున్నాడని నేపథ్యంలో అతనిపై అనుమానంతో వ్యక్తిని చంపిన మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం మండల కేంద్రాన్ని తీసుకురావడానికి అనేక ఇబ్బందులకు గురయ్యారు. గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ వచ్చే అవకాశం లేదు. దీనితో స్థానిక ఎస్సై ఏర్పాటుచేసిన ప్రైవేట్ వెహికల్ లో మృతదేహాన్ని తీసుకొచ్చారు. అనేక సంవత్సరాలుగా మారుమూల అటవీ ప్రాంత గ్రామాలలో నివసిస్తున్న మాకు వర్షాకాలంలో సరైన రహదారులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రభుత్వాలు మా గ్రామాలకు రహదారుల నిర్మాణం చేపట్టాలని ఆదివాసి గిరిజనులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## కరుణించమ్మా..... కనకదుర్గమ్మ

**-దుర్గమ్మ పూజలో పాల్గొన్న నాగ సీతారాములు**



**సుజాత నగర్, సూర్య(మేజర్ న్యూస్) -** మండలాపరిధిలోని సింగభూపాలెం గ్రామంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు . మండప కమిటీ ఆహ్వానం మేరకు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు సింగభూపాలెం గ్రామంలో గల దుర్గామాతను గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనకదుర్గమ్మ దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , ఆరోగ్యంగా , అష్టైశ్వర్యాలతో , పాడిపంటలతో గ్రామాల వెలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు . అనంతరం మండప కమిటీ సభ్యులు నాగ సీతారాములకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటాలొద్దు

**- మున్సిపల్ కమిషనర్ నాగరాజు**
**-రెస్టారెంట్లను ఆకస్మిక తనిఖీ**



అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలో ఖమ్మం రోడ్డులో రెస్టారెంట్‌ను మున్సిపల్ కమిషనర్ బి.నాగరాజు తనిఖీ చేశారు.రెస్టారెంట్లో ఫ్రిజ్లో నిల్వ ఉంచిన ఆహారపదార్థాలను పరిశీలించారు. నిల్వ ఉంచిన మాంసం,ఇతర పదార్థాలను ఎందుకు ఉంచారో ఆరా తీసి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదే విధంగా నిలువ ఉంచిన ఆహారాన్ని ఫ్రిడ్జలో ఉంచినట్లయితే భారీ చలనాలు విధిస్తామని వినకపోతే లైసెన్సులు కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా నాణ్యతలేని నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను రెస్టారెంట్లలో ప్రజలకు అందిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని నిర్వాహకులను మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

అన్నపురెడ్డిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని నర్సాపురం , నామవరం రెవెన్యూ గ్రామాల్లో గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి జి అనూష పర్యటించి వరి పంటలను పరిశీలించారు. పిటి 2782 వరి రకంలో బెరుకులు ఉన్నాయని రాజాపురం రైతులు మండల వ్యవసాయ శాఖ అధికారికి ఫిర్యాదు చేయగా, ఆ పంట పొలాలను మండల వ్యవసాయ శాఖ అధికారి క్షుణ్ణంగా పరిశీలించి, బెరుకులు ఉన్నాయని నిర్ధారించి, బిరుకుల శాతాన్ని పరిశీలించడానికి శాస్త్రవేత్తల కొరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇస్తామన్నారు. త్వరలో శాస్త్రవేత్తలు వరి పంటను పరిశీలిచ్చి నిర్ధారిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సరిత, వరి వంగడాల డీలర్ సత్యనారాయణరెడ్డి, రైతులు, తదితరులు ఉన్నారు.



# ప్రమాదాలకు నిలయంగా దమ్మపేటరోడ్డు డివైడర్ పనులు

**-అధికారుల పర్యవేక్షణకరువు**

**-ప్రమాదపు సూచిక బోర్డులు లేని పనులు**





దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని గత ఆరు నెలలుగా జరుగుతున్న రోడ్డు డివైడర్ పనులు పట్టణ ప్రజలకు ప్రమాదాలకు నిలయంగా మారాయి. రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా రహదారిపై రాళ్లు ఉండటంతో వాహనదారు పలు ఇబ్బందులను ఎదుర్కోవటంతో పాటు రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు.రోడ్డు డివైడర్ నిర్మాణానికి ఉపయోగించే పరికరాలను రోడ్లపైనే ఉంచడంతో రాత్రి వేళల్లో వాటిని ఢీకొని వాహనదారులు గాయాల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు కనీస పరిరక్షణ లేకుండా నిర్లక్ష్యం వహించడం పై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలోనే డివైడర్ పనులు జరుగుతున్న నేపథ్యంలో పనులు జరుగుతున్నాయనే తెలిపే సూచిక బోర్డులు రహదారులపై లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు రోడ్డుపై ఉన్న దుమ్ము ధూళితో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా మండలంలో ఉన్న పలు రహదారులు గుంతలుగా ఏర్పడి రోజుకో రోడ్డు ప్రమాదం జరుగుతున్న సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు నిద్రావస్థలో ఉండటంతో అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.ఈ దిశలోనే రోడ్లపై ఉన్న చెట్లతో గుమ్ముగుడి ఎదుట వచ్చే వాహనం కనపడకుండా రోడ్డు మొత్తం చెట్లతో కలిసిపోయి ఉండటంతో ప్రమాదాలకు నిలువుగా మండలంలోని పలు రహదారులు మృత్యువు బెల్ మోగిస్తున్నాయి. ప్రమాదాలు జరగకుండా రోడ్ల పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్య ధోరణికి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పట్టించుకోని రోడ్డు మరమ్మతులను చేపట్టాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్, సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు దృష్టికి సమస్యను తీసుకెళతామని ప్రజలు తెలియజేస్తున్నారు.

# దేశం యావత్తు గర్వించదగిన మహోన్నత వ్యక్తి ఎస్ పి బాలసుబ్రమణ్యం

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**

గొప్ప గాయకుడిగా భారతదేశం యావత్తు గర్వించదగిన మహోన్నత వ్యక్తి ఎస్ పి బాలసుబ్రమణ్యం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గాన గాంధర్వుడు ఎస్ పి బాలసుబ్రమణ్యం వర్ధంతి సందర్భంగా కాసిం మెగా ఈవెంట్స్, భాష శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి పాల్వంచ కళాకారుల ఆధ్వర్యంలో బాలు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. గురువారం స్థానిక మున్సిపల్ రోడ్ లో బాలసుబ్రహ్మణ్యం పాటల కచేరి నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కొత్వాల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బాలసుబ్రమణ్యం తన గేయాలతో తెలుగు రాష్ట్రాలను ఉర్రూతలూగించిన గాయకుడు అన్నారు.వేలాది మంది కళాకారులను ప్రోత్సహించి వారిని గాయకులుగా తీర్చిదిద్దిన వ్యక్తి ఎస్ పి అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె కాసిం, ఎస్.కె భాషా,పాకాలపాటి రోశయ్య చౌదరి,వేముల కొండలరావు, రసూల్,సిర్దు ,మౌలా,మహబూబ్, వసంత్, మోహన్, రాంబాబు టీఆర్ఎస్ నాయకులు మంతపురి రాజు గౌడ్,సింధు తపస్వి,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, ఎస్వీఆర్ కే ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, ఎస్కే చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు, సందు ప్రభాకర్ ధర్మసోత్ ఉపేందర్ నాయక్, పాతూరి రామ్మోహన్ రెడ్డి, సాంబయ్య, పాల్గొన్నారు.

# మణుగూరులో భారీ వర్షం

**-సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం**

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- అల్పపీడన ప్రభావంతో తెలంగాణాలో ఈ నెల30 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో గురువారం మణుగూరు ఏరియాలో భారీ వర్షం కురిసింది. దీంతో సింగరేణి ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది.సుమారు గంటసేపు కురిసిన వర్షానికి జనజీవనం పూర్తిగా స్తంభించింది.లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శుక్రవారం కూడా భారీ వర్షం కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది.



# భక్తుడి పై దాడికి పాల్పడిన యువకుడు



భద్రాచలంఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనానికి వచ్చిన ఓ భక్తునిపై గోదావరి ఘాట్ వద్ద పిండ ప్రధాన సామాగ్రి అమ్ముతున్న వ్యాపారి భక్తుడు పై దాడి చే యడంతో భక్తుడు తీవ్రంగా గాయపడ్డాడు. భద్రాద్రి రామయ్య దర్శనానికి కుటుంబ సైతం భద్రాద్రి కి చేరుకున్న భక్తుడు గోదావరి పవిత్ర స్నానానికి కుటుంబంతో సహా వెళ్లిన భక్తుడు, వారి పెద్దల పేరుతో పిండ ప్రధానం చేద్దామనే నేపథ్యంలో అక్కడే పిండ ప్రధానాల సామగ్రి అమ్ముతున్న ఒక యువకుడిని ధర ఎక్కువగా చెప్తున్నావని భక్తుడు ప్రశ్నించడంతో అప్పటికే మద్యం సేవించి ఉన్నఆ వ్యాపారి భక్తునిపై విచక్షణ రహితంగా దాడి చేసి ఇష్టానుసారంగా బూతులు తిట్టుతూ సిందులేస్తే చిందులేశాడు. దీంతో కంగు తిన్న భక్తుడు, వెంట వచ్చిన కుటుంబం సైతం దాడి చేసిన వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎన్నో వందల కిలోమీటర్ల దూరం సుధీర ప్రాంతాలు నలుదిక్కుల నుండి భద్రాచలం పుణ్యక్షేత్రానికి భక్తులు వస్తారు.ఈ క్రమంలోనే గురువారం రామయ్య దర్శనానికి వచ్చిన భక్తుడిపై ఓ యువకుడు చేసిన

# గుండాల తహసీల్దార్ గా ఖాసిం పదవి బాధ్యతల స్వీకరణ



గుండాల, సూర్య (మేజర్న్యూస్)- గుండాల తహసీల్దారుగా ఖాసిం గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పనిచేసిన రషీద్ కొత్తగూడెం కలెక్టరేట్ కు బదిలీపై వెళ్లారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి ఖాసిం గుండాల తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు.

# జేకే ఓసీలో ఏఐటీయూసీ పిట్ మీటింగ్

**-యూనియన్లో చేరిన పలువురు కార్మికులు**

**-కండువాలు కప్పి ఆహ్వానించిన నాయకులు సారయ్య, నజీర్ అహ్మద్**



-ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఇల్లందు ఏరియా జేకే ఓసీ నందు పిట్ కార్యదర్శి నాదెండ్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన గుర్తింపుసంఘం ఏఐటీయూసీ పిట్ మీటింగ్ గురువారం ఉదయం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య, బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ లు హాజరై మాట్లాడుతూ..రెండేళ్లుగా ఖాళీగా ఉన్న క్లరీకల్ పోస్టులు రాతపరీక్ష నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో జాప్యం చేస్తూ నేటికీ బోర్డు నిర్వహణ జరగలేదని దీంతో కార్మికులు ఆవేదన చెందుతున్నారని తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. వాస్తవ లాభాలవాటా కార్మికులకు చెల్లించకపోవడం దారుణమని దీన్ని తమ యూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం యూనియన్ విధానాలకు ఆకర్షితులైన ఈపీ ఆపరేటర్లు, జనరల్ అసిస్టెంట్లకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రాజారాం, నాగేశ్వరరావు, సుందర్, కృష్ణ, పైడిరాజు, అజీజ్, వెంకటేశ్వర్లు, ప్రసాదరెడ్డి, షరీఫ్, పూర్ణచంద్రరావు, మహబూబ్, జానీ, క్రాంతి, జరీనా, దుర్గా, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్ ను పరిశీలించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య...

టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)-మండల కేంద్రంలోని కోదండ రామాలయం వద్ద బతుకమ్మ ఘాట్తో పాటు పలు కార్యక్రమాలను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం పరిశీలించారు. కోదండ రామాలయం వద్ద బతుకమ్మ ఘాటును పరిశీలించి, ఏర్పడిన గుంటలను పూడ్చి ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఐదో రోజునా అట్ల బతుకమ్మకు మహిళలు హాజరవుతారని, తక్షణమే బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. మహిళలకు ఎటువంటి ఆటంకం కలవకుండా పకడ్బందీగా నిర్వహించాలని, అన్ని రకాల వసతులు కల్పించాలని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయ జరుగుతున్న మరమ్మతుల పనులను పరిశీలించారు.టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయం సమీపంలో స్వచ్ఛత ఈ సేవలో భాగంగా శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, ఎంపీడీవో మల్లీశ్వరి,వివిధ శాఖల అధికారులు, నాయకులు ఇస్లావత్ రెటడ్యా నాయక్, మూడు సంజయ్, గణేష్, సర్దార్, సిఐ బత్తుల సత్యనారాయణ,ఎస్సై రాజేందర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

www.suryaa.com

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

# శ్రీ కాత్యాయనీ దేవి అలంకారంలో శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 25 :**

4వ రోజు యన్ ఎస్ పీ క్రాస్ రోడ్ నందు వేంచేసి ఉన్నా శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారు దేవస్థానం నందు జరుగు దేవి శరన్నవ రాత్రుల పూజ కార్యక్రమములో భాగం గా గురువారం నాల్గవ రోజు అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకారం లో భక్తులు అందరికి దర్శనమిచ్చారు. ఈరోజు అమ్మవారికి అభిషేక-అలంకార-పూజ..,కాత్యాయనీ దేవి అష్టోత్తరనామ-కుంకుమర్చన పూజ-మంత్ర-పుష్ప నిరాజనం-మంగళహారతి కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# రాశి పత్తి అద్భుత దిగుబడి..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

రాశి సీడ్ కంపేని కి గొప్ప చరిత్ర ఉందని పత్తి నాణ్యతతో పాటు తెల్లధనం,మంచి దిగుబడి వస్తుందని మండలంలోని పలుగ్రామల రైతులు రాశి కి సంభందించిన స్విఫ్ట్ పత్తి సాగు చేసిన రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.మండలంలోని గుబ్బగుర్తి గ్రామ లో గల దోడ్డపనేని వెంకటేశ్వరరావు సాగుచేసిన స్విఫ్ట్ పత్తి దిగుబడి అంచనా ప్రదర్శన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు.చుట్టుపక్క రైతులు ఈ కార్యక్రమానికి హాజరై పత్తి ఎదుగుదల బ్రాంచెస్ ఏర్పాటైన కాయలు,పూత అన్నిటిని క్షుణంగా పరిశీలించారు. ఈప్రదర్శన కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా వైరా కృషి విజ్ఞాన్ కేంద్రం కోఆర్డినేటర్ ఫణిశ్రీ హాజరై స్వీట్ సాగు రకం గురించి సాగు చేసిన వెంకటేశ్వరరావు అనే రైతును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్విఫ్ట్ పత్తి రకం ప్రతికూల వాతావర్ణానికి బలంగా తట్టుకో గలిగిందని ఎటువంటి వాతావరణంకైనా తట్టుకునే స్వభావం ఎక్కువగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.దాని యొక్క ప్రత్యేకతలను వివరించారు. సాగు చేసిన రైతు ప్రదర్శనలో పాల్గొన్న తోటి రైతులతో స్విఫ్ట్ పత్తి రకం,సాగులో



మెలుకువలు గురించి వివరించారు. ఈ ఏడాది కురుస్తున్న అకాల వర్షాలకు తట్టుకునే గుణం వుంటుందని మిగిలిన రకాలతో పోలిస్తే ఇది ఎక్కువగా తట్టుకునే స్వభావం,కాయలు లావుగా వుంటుందన్నారు. వైరస్ లను తట్టుకొని తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడి వస్తుందని అన్నారు.రాసి కంపెనీకి సంబంధించిన స్విఫ్ట్ సీడ్స్ పత్తి సాగు పొలాన్ని చూసిన ప్రతి రైతు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాసి సీడ్ కంపెనీ ఏరియా మేనేజర్ మొక్కపాటి రమణ కుమార్ కెవికె సిబ్బంది ఆగ్రోరైట్ సేవా కేంద్రం నిర్వాహకులు, కుమ్మరి నాగేశ్వరరావు గ్రామ పెద్దలు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే పిల్లలలో ఎదుగుదల

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



పౌష్టికాహారంతోనే పిల్లల శారీరక,మానసిక వికాసం కల్గుతు ందని ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్టు ముచ్చర్ల. గోవింద్రాల సెక్టర్ సూపర్‌వైజర్లు. వి లలి తమ్మ. జి కృష్ణకుమారి అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా కొమ్మినేపల్లి. గోవిందరాల బంజా రా లోగల అంగన్‌వాడీ కేంద్రా లలో లబ్ధిదారులకు పోషకాహారం,పై అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు సరైన ప్రత్యేక పౌష్టికాహారం అందించాలని సూచించారు.నిర్ణీత సమయంలో గర్భిణీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు అనంతరం.అంగన్వాడి కేంద్రాలలో శ్రమదానం. ర్యాలీ. ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఝాన్సీ ఉషా లక్ష్మి.అరుణ ఆయాలు,గర్భిణీలు,బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంటూరి భద్రమ్మ దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**-ఇంటూరి శేఖర్ మాతృమూర్తికి నామ ఘన నివాళ్లు**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని గోపాలరావుపేట లో జరిగిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్



కుటుంబ సభ్యులను నామ పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూష ణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ, బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభి లాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

నిత్యం రోగులకు చికిత్స చేస్తూ... మందులతో కుస్తీ పడే వైద్యులు గురువారం బతుకమ్మ ఆడారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యులు, నర్సులు, ఆశా కార్యకర్తలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడుతూ... కోలాటాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ మహిళల సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకగా నిలుస్తుందన్నారు. బతుకమ్మ వేడుకలు కేవలం పండుగలను జరుపుకోవడమే కాకుండా వైద్య సిబ్బంది తమ దైనందిన జీవితంలో సంస్కృతి ప్రాముఖ్యతను చాటేందుకు ఉపయోగపడతాయన్నారు.

# వంద పడకల హాస్పిటల్ ని వెంటనే ప్రారంభించాలి

**- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు**

**మధిర సూర్య మేజర్ న్యూస్**

మధిర పట్టణంలో నిర్మించిన 100 పడకల హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మధిర మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వంద పడకల హాస్పిటల్ నుండి మధిర పట్టణంలోని సిహెచ్సి హాస్పటల్ వరకు పాద యాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో సిపిఎం పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై 100 పడకల హాస్పిటల్ ని వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎందుకు హాస్పటల్ ని ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ మధిర మరియు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలతో బాధపడుతూ ఖమ్మం మరియు విజయవాడ సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ స్థానిక కాంగ్రెస్ నాయకత్వం గుర్తించి వారి సమస్యలను అర్థం చేసుకొని ప్రభుత్వానికి తెలియజేసి బట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మండలంలో అనేకచోట్ల వైరల్ జ్వరాలతో యాక్సిడెంట్లు భారిన పడిన రోగులు గుండె మరియు ఊపిరితిత్తులు, మహిళల సమస్యలు, పిల్లల ఆరోగ్య సమస్యలు డయాలసిస్ సమస్యలతో సతమతమవుతున్న రోగులకు అందుబాటులో ఉన్న హాస్పటల్ ను ప్రారంభించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు? ఏమైనా ప్రాథమిక అవసరాలు ఉంటే డాక్టర్లను కేటాయించాల్సి ఉంటే ఇంకా నిర్మించాల్సిన ఏర్పాటు చేయాల్సిన పరికరాలు ఉంటే రాష్ట్ర ఉప




ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క తన సొంత నియోజకవర్గంలో ఉన్న హాస్పటల్ పై ఎందుకు దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హాస్పిటల్ ప్రారంభించాలని చేస్తున్న ఆందోళన కారులపై విమర్శలు చేయడం కాదని వెంటనే హాస్పిటల్ ప్రారంభిస్తే పేద మధ్యతరగతి సాధారణ ప్రజలకు ఉపయోగ పడుతుందని ఆ విషయంపై దృష్టి సారించాలని తెలియజేశారు. రాజకీయ కక్షలు రాజకీయ విభేదాలతో అభివృద్ధి ముందుకు నడవదని ప్రజలకు నష్టం జరుగుతుందని అన్నారు.

ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు నాగేశ్వరరావు దివ్వెల వీరయ్య మంద సైదులు పడకంటి మురళి మద్దాల ప్రభాకర్ తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు నాయుడు శ్రీరాములు గౌరరాజు ధనలక్ష్మి పుచ్చకాయల కిషోర్ పెంటి వెంకట్రావు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**-అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తుమ్మల యుగంధర్**



**ఖమ్మం, టౌన్ సూర్య న్యూస్:** స్థానిక 42వా డివిజన్ నిజాంపేట్ రాతి దర్వాజ్ వద్ద దుర్గా దేవి నవరాత్రులలో భాగంగా మైసమ్మ త్రి శక్తి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామత మండపం వద్ద మహా అన్న ప్రసాద కార్యక్రమన్నీ ప్రారంభించిన డైనమిక్ లీడర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగందర్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకల పాటి విజయనిర్మల శేషగిరి ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అశ్రీఫ్, డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, సామద్,రాంబాబు, రమేష్ షోకత్,రెహమాన్, నసీమ, పర్వీన్,తదితరులు పాల్గొన్నారు

# మహిళలను వంటింటికి పరిమితం చేసే మనువాదాన్ని వ్యతిరేకిద్దాం

**-మహిళల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం**

**-రంగురంగుల పూలతో ఊరు వాడన బతకమ్మ ఆడుదాం**

**-ఐద్వా జిల్లా నాయకురాలు మచ్చా మణి, గుడిమెట్ల రజిత.**



**సూర్య మేజర్ న్యూస్ వైర టౌన్:-**

ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.మనువాదాన్ని వ్యతిరేకిద్దాం, మహిళా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం, రంగు రంగుల పూలతో ఊరు వాడన బతుకమ్మ ఆడుకుందామని ఐద్వా జిల్లా నాయకురాలు మచ్చా మణి, గుడిమెట్ల రజిత అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ లో మహిళలకు బ్రతుకు నిచ్చే అమ్మ బతుకమ్మ స్ఫూర్తితో ఆడపిల్లలను పుట్టనిదాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, బ్రతకనిద్దాం అంటూ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చా మణి, గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మహిళలను వంటింటికి పరిమితం చేసే మనువాదాన్ని వ్యతిరేకించాలని, మహిళల హక్కుల కోసం, భద్రత కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ప్రతిరోజు ఏదో ఒకచోట ఆడపిల్లల మీద అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయని, సభ్య సమాజం తలదించుకునేలా వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలపై అఘాయిత్యాలు జరగడానికి పాలక వర్గాల నిర్లక్ష్యమే ప్రధాన కారణం అన్నారు. మహిళల చట్టాలను అమలు చేయడంలో, మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. మహిళలపై జరుగుతున్న అణిచివేత, అత్యాచారాలు, వివక్షతను సభ్య సమాజం ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ నాయకులు మాదినేని రజిని, చావా కళావతి, తాటి కృష్ణకుమారి, కోటేరు మాధవి, జాలాది జ్యోతి, మాదినేని పద్మ, నక్క పద్మజ, తెల్లబోయిన ఉమా, రంగు శ్రీలత, పొనుగుమాటి అఖిల, కుదురుపాక నాగమణి, యలదండి సక్కుబాయి, యనమద్ది కవిత, చెరుకూరి వసంత, వెంపటి కృష్ణకుమారి, శంకరశెట్టి కృష్ణవేణి, వడ్లమూడి విజయ, పెద్దప్రోలు మహేశ్వరి, శ్రీదేవి, తాళ్లూరి శైలజ, నందిగామ రాధ, గౌలీకర్ సుస్మిత, జాలాది సాయిత్రి దుర్గ, కుదురుపాక హేమశ్రీ, గుండ్ల సాహితీ, వర్ష, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి..

**-మాజీ మంత్రి పువ్వాడ**

**-ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు పెట్టాలంటే భయపడుతుంది..**

**-ఇచ్చిన అబద్దపు హామీలు నెరవేర్చలేక కాలం గడుపుతూ కేసీఆర్ పై నిందలు..**

**-ఖమ్మం నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ..**





**ఖమ్మం సూర్య బ్యూరో**

గురువారం ఖమ్మం నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం మమత క్యాంపస్ నందు అజయ్ కుమార్ ఇంటి వద్ద జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు.రేవంత్ ప్రభుత్వం రైతులకు యూరియా ఇవ్వలేక రైతులకు పనిలేక లైన్లో నిలబడుతున్నారని,ఆడవాళ్లు సైతం చెప్పులు లైన్లో పెట్టి యూరియా కోసం ఎదురుచూపులు చూస్తుంటే వారిని అవహేళన చేస్తున్నారు.ఈ రేవంత్ రెడ్డి ఇచ్చిన అబద్దపు హామీలు ఏమి నెరవేర్చలేక కేసీఆర్ ని తిట్టడం లేదంటే కాళేశ్వరం మీద కమీషన్ వేసి ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాళేశ్వరం కూలిపోయింది అని చెప్పి మళ్ళీ హైదరాబాద్ కు కాళేశ్వరం నీళ్లు తీసుకొస్తానని శంకుస్థాపనలు చేస్తున్నాడు.రైతులకు ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు బంధు,నిరుద్యోగ భృతి,4వేల పెంక్షన్,ఆడపిల్లలకు స్కూటీలు,కల్యాణలక్ష్మితులం బంగారం ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడుతున్నాడు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలకు రైతులకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని అన్నారు.మనిషి అన్న తర్వాత ప్రతి ఒక్కరికి ఏదొక సమస్య వస్తుంటుంది దానికి కొంతమంది నన్ను ఎదుర్కోలేక ఖమ్మంలో పోటీచేయ్యడు ఇక రాడు అని తప్పుడు ప్రచారాలతో శునకానందం పొందుతున్నారు.రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ని సీఎంగా చేసే వరకు మరలా కేటీఆర్ ని సీఎంగా చూసే వరకు నాకేమి కాదు నేను ఇక్కడే ఉంటా మీకు అండగా ఉంటా అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూ షణం,మాజీ మార్కెట్ చైర్మన్ అర్జెసీ కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ కమర్,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మండల అధ్యక్షులు వీరు నాయక్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,నాయకులు మెంతుల శ్రీశైలం, అమరగాని వెంకన్న, హరిప్రసాద్,లక్ష్మణ్ నాయక్ కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,-వైభవంగా కలెక్టరేట్‌లో అట్ల బతుకమ్మ వేడుకలు.....**

**-కలెక్టరేట్ లో నిర్వహించిన అట్ల బతుకమ్మ సంబరాలలో పాల్గొని, మహిళలతో కలిసి బతుకమ్మ అడిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్లో ఐదవ రోజు అట్ల బతుకమ్మ సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలతో పూజించారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు.

ఉద్యోగులు, సిబ్బంది అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.ఈ వేడుకలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, సివిల్ సప్లయ్ శ్రీలత, బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, తహసీల్దార్లు అరుణ, శ్వేత, సునీల్ రెడ్డి, శ్రీరాం, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

**-మండపాల వద్ద బతకమ్మల సందడి**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** దసరా సందర్భంగా జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు వైరాలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి మండల కేంద్రమైన వైరాలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయం శ్రీ షిరిడి సాయిబాబా మందిరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం అమ్మవారు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. కాత్యాయిని దేవి అవతారంలో అమ్మవారు స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నాలుగో రోజు భక్తులకు దర్శనమిచ్చారు ఉత్సవాలు పురస్కరించుకొని మందిరంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజ పుణ్యా వచనం సహస్రనామార్చన కార్యక్రమాలు జరిపారు. మందిరంలో భక్తులచే హోమం నిర్వహించారు సాయంత్రం బతుకమ్మ వేడుకల్లో చిన్నారులు యువతులు మహిళలు వివిధ రకాల పూలతో తయారుచేసిన బతుకమ్మలతో ఆడి పాడారు. మందిర కమిటీ సభ్యులు మాట్లాడుతూ శుక్రవారం మందిరంలో మహిళలకు సామూహిక కుంకు పూజలు నిర్వహిస్తున్నామని ఆదివారం చండీయాగం నిర్వహిస్తున్నామని చండీయాగంలో కూర్చుండే దంపతులు రూ 1000 లు చెల్లించి యాగంలో పాల్గొవాలని తెలిపారు

# సర్వీస్ నౌ ఏఐ సమ్మిట్ కు యస్.బి.ఐ.టి. విద్యార్థులు







ఖమ్మం (సూర్య బ్యూరో):

ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ హైదరాబాద్లో నిర్వహించిన జాతీయ స్థాయి ఏఐ సమ్మిట్ లో తమ కళాశాలకు చెందిన సి.యస్.ఈ. విద్యార్థినిలు పాల్గొన్నారని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 5 వేల మంది పాల్గొనగా ఖమ్మం జిల్లా నుండి కేవలం తమ కళాశాల విద్యార్థినిలుకు మాత్రమే ఆహ్వానం అందిందని తెలిపారు. గురువారం హైదరాబాద్ హెచ్.ఐ.సి.సి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో తమ కళాశాల విద్యార్థినులు వివిధ యాక్టివిటీస్ లో పాల్గొని సంస్థ ప్రతినిధులతో మమేకమైనట్లు తెలిపారు.అమెరికాలోని క్యాలిఫోర్నియా సాంటాక్లారా కేంద్రంగా కలిగిన సర్వీస్ నౌ, ఆటోమేటెడ్ బిజినెస్ వర్క్ ఫ్లోల సృష్టి మరియు నిర్వహణ వ్యవహారాలతో పాటు ఐటి రంగ సర్వీసులను అందిస్తుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. గురువారం నిర్వహించిన ఏఐ సమ్మిట్ ద్వారా ఒక రోజు హ్యకథాన్, ఏఐ జాబ్ సర్చ్, ఏఐ ఏజంట్స్, రెజ్యూమే బిల్డింగ్, ఐటి రంగంపై ఏఐ ప్రభావం వంటి అనేక విషయాల పై సదస్సును నిర్వహించారని, వివిధ దేశాల నుండి,




విప్రో, కాగ్నిజెంట్, అసెంచర్ కంపెనీ ప్రతినిధులు, వక్తలు తమ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మరియు జనరేటివ్ ఏ ఐ వంటి అడ్వాన్స్ ప్రాజెక్ట్ పై సర్వీస్ నౌ ప్రతినిధుల ప్రెజెంటేషన్ తమ విద్యార్థుల ఆలోచనలను మార్చాయని, రానున్న రోజులలో సంస్థ చేపట్టనున్న ప్రాజెక్టులు ఆసక్తిని కలిగించాయని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో సి.యస్.ఏ.. సి.ఏ.డి. సర్టిఫికేట్లు పొందిన ఎందరో విద్యార్థులతో ముచ్చటించి తమ పరీక్షా విధానంపై మెళుకువలను విద్యార్థులకు సూచించారని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో అక్టివిటీలతో పాటు హ్యకథాన్ విజేతలను ప్రకటించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వీస్ నౌ సంస్థ నేషనల్ లీడ్ జి. భాస్కర్, సీనియర్ ప్రోగ్రామ్ స్పెషలిస్ట్ పి. జాషువా, ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ యమ్. రాహుల్, వివిధ దేశాల ప్రతినిధులు, కళాశాల టీ.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా. జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ సవరణ.....

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-భూ భారతి దరఖాస్తులను పరిష్కరించి అర్హులకు భూ హక్కుల కల్పన**

**-డీలర్లు మాత్రమే రేషన్ షాపులను నడపాలి**

**-రెవెన్యూ శాఖలోని పలు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం (సూర్య బ్యూరో):

పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ సవరణ ప్రతిపాదనలు తయారు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, రెవెన్యూ శాఖలోని పలు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు.భూముల మార్కెట్ విలువ సవరణ, నిషేధిత భూముల జాబితా రిజిస్టర్ (22(ఎ)), భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, రేషన్ షాపుల పర్యవేక్షణ, జాతీయ రహదారుల కోసం సేకరించిన భూములను మ్యూటేషన్ చేయడం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్వే నెంబర్ వారీగా అధ్యయనం చేసి భూముల విలువ సవరణ ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. భూముల విలువ సవరణ ప్రతిపాదనలు సహేతుకంగా తయారు చేయాలని, పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ పకడ్బందీగా నిర్ణయించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూముల మ్యూటేషన్





త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం సేకరించిన భూములను ఆయా శాఖల పేరు మీద మ్యూటేషన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఉన్న భూముల మ్యూటేషన్ తక్షణం పూర్తి చేయాలని అన్నారు. 22(ఎ) రిజిస్టర్ రూపకల్పనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ భవనాల వివరాలు డోర్ నెంబర్ తో సహా వీటిలో నమోదు చేయాలని అన్నారు. భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు భూ హక్కులను కల్పించాలని అన్నారు. మండలంలో ఉన్న రేషన్ షాపులను తహసిల్దార్ క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అన్నారు. రేషన్ షాపులను ప్రభుత్వం ఆథరైజ్ చేసిన డీలర్లు మాత్రమే నడపాలని అన్నారు. అక్టోబర్ చివరి నాటికి జిల్లాలో ఉన్న అన్ని రేషన్ షాపులను తనిఖీ పూర్తి చేసి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావే శంలో జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు, జిల్లా పౌర సర ఫరాల అధికారి చందన్ కుమా ర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, సబ్ రిజిస్ట్రార్ లు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మన పాలేరు మన శ్రీనన్న పోస్టర్ ఆవిష్కరించిన పొంగులేటి శ్రీనన్న

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని 28,29,30,31 మరియు 32 వార్డ్ ల గడప గడప కు మన కాంగ్రెస్ ప్రజా పాలన మన పాలేరు మన శ్రీనన్న అనే పోస్టర్ ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, తమ్మినేని. నవీన్, పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి. చారి, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. సురేష్, వెంపటి. వెంకన్న, పొన్నేకంటి. నర్సింహారావు,అప్పలనేని. రామారావు, సురేష్ రెడ్డి, విజయ లక్ష్మి,శ్రీకల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి....

**-జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి**

ఖమ్మం (సూర్య బ్యూరో):



నేడు (సెప్టెంబర్ 26 న) వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నేడు (సెప్టెంబర్ 26న) ఉదయం 9.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేజీ సిరిపురంలో పోషణ మాసం,బతుకమ్మపై అవగాహన



వైరారూరల్(సూర్య న్యూస్):- సెప్టెంబర్ 25

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని కేజీ సిరిపురం గ్రామ అంగన్వాడి కేం ద్రం నందు వైరా మున్సిపాలిటీ,మండల పరిధిలో గల అంగన్వాడి టీచర్లు పోషణమాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ బాల త్రిపుర సుందరీ దేవి హాజరై పోషణ మాస ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుచరిత దేవి హాజరై పోషక విలువలున్న ఆహారాన్ని ప్రతిరోజు తీసుకోవాలని వివరించి,ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్ను పరిశీలించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహారా విలువలున్న ఆహార పదార్థములను తయారుచేసిన తలులకు అంగన్వాడీ టీచర్స్ కు బహు మతులు ఇవ్వడం జరిగింది. అనంతరం గ్రామ మహిళలకు,విద్యార్థుల తల్లులకు,బాలింతలకు,గర్భిణీ స్త్రీలకు బతుకమ్మ ఆటలు ఆడి బతుకమ్మపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సరిత,బీజాన్బి, శ్రీలక్ష్మి, అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు, నందు ఘనంగా బతుకమ్మ సంబరాలు

సూర్య ప్రతినిధి ఖమ్మం



జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, ఖమ్మం ప్రధాన కార్యాలయం నందు అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మహిళా ఉద్యోగులు బతుకమ్మను వివిధ రకాల పూలతో అమర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆటపాటలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో వి.ఎన్. ఆదిత్య గారు, డైరెక్టర్ పునుకొల్లు రామబ్రహ్మం ,బ్యాంకు ఉన్నతాధికారులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేవ్ కేసుల్లో నిందితులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి

**– సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలి**

**–జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**






**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)–**

గ్రేవ్ కేసుల్లో నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా భాద్యతగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. గురువారం అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని అయన సందర్శించారు. ముందుగా కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కోడిపందాలు,పేకాట, బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రదేశంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు పోలీస్ స్టేషన్ కాబట్టి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పాడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగరాజురెడ్డి,ఎస్సైలు యాయాతి రాజు,అఖిల,దమ్మపెట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాలకు ఉచిత ENT వైద్య పరిక్షలు :పోలీస్ కమిషనర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రవీణ్ ENT హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెవి, ముక్కు, గొంతు పరిక్షల ఉచిత వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గురువారం వంద మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి కోసం ENT వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిత్యం విధి నిర్వహణలో వుండే పోలీస్ సిబ్బందికి తమ చెవి, ముక్కు, గొంతు వంటి చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్య నిపుణుల సలహా, సూచనలతో ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవార్చుకోవాలని అన్నారు. సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & అర్డర్ ప్రసాద్ రావు,అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, విజయబాబు,ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సాంబశివరావు, నాగుల్ మీరా, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## తరచుగా గొడవలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వ్యక్తి అరెస్టు రిమాండ్ కు తరలింపు ...

**.ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం రమణ గుట్టకు చెందిన సంకినేని మహేష్ అను వ్యక్తి తరచుగా గొడవలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడు. అదే క్రమంలో 22.09.25న వికలాంగుల కాలనీ నందు పాత గొడవలను మనసులో పెట్టుకొని ప్రభాకర్ అనే వ్యక్తిని మహేష్ మరియు అతని స్నేహితులు కలిసి దాడి చేసి కొట్టడం జరిగింది. ఇవే కాకుండా మహేష్ పై ఇప్పటివరకు ఏడు కేసులలో నిందితుడిగా ఉన్నాడు. అతన్ని ఆర్గనైజ్డ్ క్రిమినల్ కింద అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.

అతనిపై రౌడీషీట్ కూడా తెరవబడుతుంది. యువతకు హెచ్చరిక.... అనవసరమైన గొడవలలో తలదూర్చి శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి బాలకృష్ణ హెచ్చరించారు.

## సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

**.ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం నగరం కు చెందిన ఒక రిటైర్డ్ ఉద్యోగి బ్యాంక్ అకౌంటుల నుండి అతనికి తెలియకుండా మొత్తం 11.49 లక్షలు కాజేసిన కేసులో గతంలో అట్టి డబ్బులు జమ అయిన మ్యుల్ బ్యాంక్ అకౌంటు హోల్డర్ లను అరెస్ట్ చేయనైనది. ప్రస్తుతం అట్టి మ్యుల్ అకౌంట్లను సేకరించి అట్టి అకౌంటు లను సైబర్ ఫ్రాడ్ స్టర్ లకు/బెట్టింగ్ App లకు సప్లయ్ చేసిన ఏజెంట్ అయిన రంగారెడ్డి జిల్లాకు చెందిన కావలి శ్రీనివాస్, వయస్సు: 40 సవత్సరములు అనే నేరస్థుడిని ఈరోజు అతని స్వగ్రామం అయిన శంకరపల్లె లో అరెస్ట్ చేసి ఖమ్మం నకు తీసుకవచ్చి అతడిని ఖమ్మం సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచి, రిమాండ్ కి తరలించారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, CH.R.V. ఫణిందర్ గారిని మరియు అట్టి టాస్క్ లో పాల్గొన్న ఎస్సైలు రంజిత్ కుమార్ మరియు విజయకుమార్ లను, కానిస్టేబుల్స్ కృష్ణా రావు మరియు ఉదయ భాను మూర్తి లను మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం C.P. శ్రీ, సునీల్ దత్, IPS గారు అభినందించారు.

## జిల్లా గ్రంథాలయంలో బతుకమ్మ సంబరాలు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయంలో బతుకమ్మ సంబరాలను గురువారం అంగరంగ వైభవంగా జరిపారు. సిద్ధార్థ కాలేజ్ జూనియర్ కాలేజ్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాని కి మరింత వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు తమ ఆటపాటలతో గౌరమ్మను పూజించి దీవెనలు పొందారు. ఈ బతుకమ్మ సంబరాలను గ్రంథాలయ చైర్మన్ శ్రీ వీరబాబు గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. పూలతో దేవుడిని కొలవడం పరిపాటి కానీ పూలనే దేవతగా పూజించడం బతుకమ్మ ప్రాశస్త్యమని ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ చెప్పారు. ఇది ప్రకృతికి సంబంధించిన పండుగని అందరూ జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కే.కరుణ కుమారి, గ్రంథ పాలకురాలు జీ మణిమృదుల,ఐ వై ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జర్పుల ఉపేందర్, అడ్వకేట్ ఉషారాణి, శాఖ గ్రంథ పాలకులు బి వాణి, గీత ,ఈశ్వరి, మోదుగుల జోగారావు, లక్ష్మీదేవి పల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. స్త్రీలంతా కలిసి ఆడి పాడారు. ఈ కార్యక్రమానికి రేడియో వ్యాఖ్యాత, కవయిత్రి, ప్రభుత్వ ఉపాధ్యాయుని అయిన కళ్యాణి తురుమెళ్ళ చక్కని వ్యాఖ్యానం అందించి బతుకమ్మ ప్రాసస్త్యాన్ని తెలియజేశారు. సద్దుల బతుకమ్మ పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు చేశారు.

## కాత్యాయిని దేవి అవతారంలో అమ్మవారు...

**–అమ్మవారిని దర్శించుకున్న భక్తులు...**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో దసరా పండుగ ను పురస్కరించుకొని నిర్వాహకులు మండపాన్ని ఏర్పాటు చేసి దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం అమ్మవారు శ్రీ కాత్యాయిని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భవాని మాలదారు లతోపాటు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా అర్చకులు సాయి శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మహిళలతో కుంకుమ పూజ చేయించారు.అనంతరం కాత్యాయనీ దేవి అవతారం ప్రాముఖ్యతను వివరించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి ప్రాంగణంలో మహిళలు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ ఆటపాటలతో అలరిస్తున్నారు.

## ఈ నెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు....

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి**

**ఖమ్మం (సూర్య బ్యూరో**



ఈ నెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఈ నెల 27న ఉదయం 9.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పురస్కారాల పులిపాటి



**-సామాజిక సేవకుడికి "జీ తెలుగు" అచీవర్స్ అవార్డ్**
**-మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అందజేత**
**-పులిపాటికి అవార్డ్ రావడం పట్ల హర్షాతిరేకాలు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ప్రతి కదలిక నిస్వార్థంతో కూడినదే అయితే గుర్తింపు దానంతట అదే వస్తుంది. పది మందికి సాయపడే మనసే ఉంటే ప్రశంశలు వాన జల్లులా కురుస్తాయి. సమాజంలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటూ విశిష్ట సేవలతో నాటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా "వాగ్దేవి" విశిష్ట సేవా పురస్కారం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా "ఉత్తమ విద్యా సంస్థల అవార్డు"ను అందుకున్న ప్రఖ్యాత వ్యక్తి డాక్టర్ పులిపాటి ప్రసాద్ అమ్ముల పొదిలోకి మరో పురస్కారం వచ్చి చేరింది. సేవే శ్వాసగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పులిపాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ న్యూస్ ఛానల్ "జీ తెలుగు" అచీవర్స్ అవార్డును బహుకరించింది.



హైద్రాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం సాయంత్రం "జీ తెలుగు" యాజమాన్యం ఈ పురస్కారాన్ని పులిపాటికి ప్రదానం చేసింది. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, సినీ దర్శకుడు హరి శంకర్, ఏఐజీ హాస్పిటల్ చైర్మన్ నాగేశ్వర రెడ్డి, జీ తెలుగు చీఫ్ ఎడిటర్ భరత్ కుమార్ లు "జీ తెలుగు అచీవర్స్" అవార్డును పులిపాటి ప్రసాద్ కు బహుకరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, సినీ నటుడు, రచయిత తనికెళ్ళ భరణి, ప్లే బ్యాక్ సింగర్ మంగ్లీ, రికార్డ్ హెూల్డింగ్ మౌంటెనీర్ కళావత్ పూర్ణ పాల్గొన్నారు.

**సేవానిరతికి పురస్కారాలెన్నో**

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ తెగువ చూపి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది మంది నిరుపేద ప్రజానీకానికి 10 లక్షలను వెచ్చించి నిత్యావసర వస్తువులు, మందులను పంపిణీ చేశారు. అలాగే తమ నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 72 మంది నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి 13 లక్షల మేర ఫీజులను తగ్గించడం, మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు. రాజకీయ అరంగేట్రం చేసిన తొలినాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్కారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన నిషేధాన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యను రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి చైర్మన్ గా సర్కారు నియమించింది. శ్రీరామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ గా ఎంపిక చేయగా ఖమ్మం జిల్లాలో ఈ గురుతర బాధ్యతను మోసే అవకాశం నాడు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది. మద్యపాన నిషేధ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరించగా పులిపాటి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టడం నాటి రాజకీయాల్లో సంచలనంగా మారింది. నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో వినియోగదారుల భద్రతా మండలి రాష్ట్ర డైరెక్టర్గా పని చేసి అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఘనత పులిపాటికి దక్కింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న ఎన్టీఆర్ ఈ భద్రతా మండలికి చైర్మన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి డైరెక్టర్ గా వ్యవహరించారు. శాసనసభ స్పీకర్ గా పని చేస్తున్న శ్రీపాదరావు, యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రతిపక్షాలను సైతం ముక్కున వేలేసునేలా చేసిన ఘనత పులిపాటి సొంతం. అప్పటి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా జడ్జిలను ఈ మహెూన్నత కార్యంలో భాగస్వాములను చేసి ప్రజల్లో వస్తు కొనుగోళ్ళు, వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాలను ఉవ్వెత్తున నిర్వహించారు. జన జాగృతి పేరిట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పులిపాటి చేసిన కృషికి అద్భుతమైన, అపారమైన గుర్తింపు లభించింది. పులిపాటి ప్రసాద్ చైర్మన్ గా, వనజీవి రామయ్య కన్వీనర్ గా జన జాగృతి పరిరక్షణ కమిటీని నియమించగా నాడు జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ వనజీవి రామయ్యతో మూడు దశాబ్దాల కిందటే కలిసి పని చేయడం ఆయన మరిచిపోలేని ఘట్టం. నాడు వనజీవితో కలిసి జిల్లా నలు మూలల్లో ఐదు లక్షల మొక్కలు నాటిన ఘనతకు గుర్తింపుగా "పర్యావరణ పరిరక్షణ విశిష్ట సేవా అవార్డు"ని నాటి ప్రభుత్వం పులిపాటికి బహుకరించించింది. రాష్ట్ర గవర్నర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అఫీషియల్ అవార్డును అందుకోవడం చరిత్రాత్మకం. పులిపాటి టిడిపిలో ఉన్నప్పటికీ ఆయన విద్యా సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం నాడు గొప్ప పురస్కారంతో గౌరవించడం విశేషం. జిల్లా కలెక్టర్ గా నాడు పని చేసిన శశిభూషణ్ కుమార్ చేతుల మీదుగా 2009లో రిపబ్లిక్ డే రోజున "ఉత్తమ ఎడ్యుకేషనలిస్ట్" అవార్డును పులిపాటి అందుకున్నారు. అలాగే 2019లో నాటి గవర్నర్ తమిళసై చేతుల మీదుగా హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో "మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు"ను ప్రసాద్ దక్కించుకున్నారు. ఆవేదికపై బిజెపి ఎంపీ బంగారు లక్ష్మణ్, ఎమ్మెల్సీ రామచంద్రరావు కూడా ఉన్నారు. 2006 సెప్టెంబర్లో నాటి కాంగ్రెస్ డైనమిక్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలోనే "ఉత్తమ విద్యా సంస్థల అవార్డు"ను పులిపాటికి బహుకరించడం సంచలనం రేపింది. తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయనకు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అవార్డును బహూకరించడం నిజంగా సంచలనమే మరి. ఉత్తమ విద్యా సేవలకు గుర్తుగా 2008 మేలో నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో జాతీయ స్థాయి "వాగ్దేవి విద్యా సంస్థల పురస్కారాన్ని" పులిపాటి అందుకున్నారు.



# నేనున్నాను అని... మాజీ ఎంపీ నామ భరోసా

**-పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని ఖమ్మం అసెంబ్లీ, పాలేరు నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించిన నామ పదవి వున్నా లేకున్నా మీకు నేనున్నాను అనే భరోసా కల్పించారు. అందులో భాగంగా కూసుమంచి మండలం, గోపాలరావుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి తో కలిసి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ, బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు. తర్వాత సింగరేణి మండలం సీతారాంపురం వాసి మన్నేటి జనార్దన్ మృతి చెందారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ రాపర్తి నగర్లోని ఆయన కుమారుడు మన్నేటి నాగేశ్వరరావు స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి తండ్రి మృతి పట్ల నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బెల్లంకొండ





శ్రీనివాస్, కొడగంటి ఆంజనేయులు, మాటి రవి, కే ప్రమోద్, వై బాలాజీ, సంపత్, ఎస్ కృష్ణ కే పూర్ణ, రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తర్వాత ఖమ్మం మమత రోడ్ ఇటీవల మృతి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు దొంగల కోటయ్య స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. వారి కుమారుడు, సీపీఎం పార్టీ ఖానాపురం హవేలీ కార్యదర్శి తిరుపతిరావు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం కోటయ్య చేసిన సేవలను, తన సిద్ధాంతం పట్ల ఆయన చూపిన కట్టుబాటును నామ కొనియాడారు. నామ తో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, బాణాల వెంకటేశ్వర్లు, వాకదాని కోటేశ్వరరావు, భూక్య జ్యోతి, చిత్తారు ఇందుమతి, సిపిఎం నాయకులు గాలి వెంకటాద్రి, జట్ల ఆనందరావు, కత్తుల అమరావతి, గాలి అంజయ్య, ధనియాకుల నాగేశ్వరరావు,కోరిన్ని వెంకటేశ్వరరావు, తోట నాగరాజు, పందుల నాగమణి, తిప్పర్తి నరసింహారావు, నర్వనేని పురుషోత్తమరావు, పోతురాజు వెంకటి, పిన్నింటి శ్రీనివాసరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత సింగరేణి విశ్రాంతి ఉద్యోగి గడిపూడి సుధాకర్ భార్య జమున రాణి మృతి పట్ల గొల్లగూడెం రోడ్లోని వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అదే విధంగా ఐదవ డివిజన్లో టీడీపీ సీనియర్ నాయకుడు కోయ శ్రీనివాసరావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నాయకులు కోలేటి రాధాకృష్ణ, తొట్టె కొమరయ్య, పంతంగి వెంకటేశ్వర్లు, కొండపర్తి వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్, యల్లంపల్లి హనుమంతరావు, పైడిపల్లి మహేష్ బిల్లగిరి వెంకటేశ్వర్లు, పెంట్యాల వెంకయ్య పాల్గొన్నారు. అనంతరంరఘునాథపాలెం క్రాస్ రోడ్ ప్రగతి ప్రైడ్ అపార్ట్మెంట్ వాసి సిరిపురపు వెంకటనరసయ్య మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు.

## సీఎంఆర్ఎఫ్ నిరు పేదలకు వరం

**-62 మందికి..రూ.20.23 లక్షల చెక్కులు అందజేత**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంలాంటిదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 62 మంది కి రూ.20 లక్షల 23 వేల 500 విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో అనేక మందికి సీఎంఆర్ఎఫ్ ని మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాఖమూరి రమేష్, నంబూరి రామారావు,గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్,కొమ్మినేని విజయబాబు,బాలాజీ, కోటేశ్వరరావు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**-బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి**

**-మాజీ ఎంపీ నామ**



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మం కార్పొరేషన్, మమతా హాస్పిటల్ ప్రాంగణం లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్యాలయంలో రాబోయే స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం నాడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నేతృత్వంలోటౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఖమ్మం నగరం, రఘునాథపాలెం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, గ్రామాలపై తనకు పూర్తి అవగాహన ఉందని, ప్రతి గల్లీ తిరిగానని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పువ్వాడ అజయ్ నేతృత్వంలో ఖమ్మం అసెంబ్లీ అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రఘునాథపాలెం మండలానికి జిల్లాలోనే అత్యధిక రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్రంలోనే ఖమ్మంకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా ప్రతి నాయకుడు, కార్యకర్త శ్రమించాలని నామ పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రతి ఓటరింటికీ వెళ్లి కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, పువ్వాడ అజయ్ మంత్రి గా చేసిన కృషి, తాను ఎంపీగా సాధించిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం రెండో ఏడాదికి చేరుకుంటున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు బాధ్యత అని ఆయన అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన పొరపాటు మరలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. రైతుల సమస్యల విషయంలో కెసిఆర్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత రాకుండా చూసుకున్నారని, కరోనా తర్వాత కేసీఆర్ సూచన మేరకు పార్లమెంటులో తెలంగాణ వాణిని వినిపించి యూరియా కొరత లేకుండా రైలు వ్యాగన్ల ద్వారా యూరియా ను రాష్ట్రానికి తెప్పించారని వివరించారు. రైతుల కోసం నాడు గోడౌన్ సామర్థ్యం పెంచి, ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచిన బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును తెలియజేశారు. ఇటీవల సోషల్ మీడియాలో ప్రజలే ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నారని ఇది ప్రభుత్వ పని తీరుకు అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ చైర్మన్ అర్జేసీ కృష్ణ, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఖమర్, బిఆర్ఎస్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మండల అధ్యక్షులు వీరు నాయక్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, నాయకులు మెంతుల శ్రీశైలం, అమరగాని వెంకన్న, హరిప్రసాద్, లక్ష్మణ్ నాయక్ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల పై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలి

**-దీనదయాళ్ జీవితం ను ఆదర్శంగా తీసుకోవాలి**

**-బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్**





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రచారం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో మొక్కులు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పండిట్ దీనదయాళ్ జీవితం నేటి తరం కు ఆదర్శమని అన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఆయన మార్గం అనుసరణీయం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ ని అన్ని స్థానాలలో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికులా పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, భువనాసి దుర్గారావు, బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, నాయకులు సూరేపల్లి జ్ఞాన రత్నం, షేక్ షర్ఫుద్దీన్, కందరబోయిన గోపి, వెంకటరమణ, కొండ హర్షపిట్టల సూరిబాబు, గడ్డం వెంకటేశ్వర్లు, పుట్టా సత్యనారాయణ, నాగరాజు, వీరు నాయక్, మన్నే రాధాకృష్ణ, నరసింహారావు మల్లికార్జున, కొండలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండలం లోని వివిధ గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం గౌరిదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయగూడెం గ్రామంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు దంపతులు పూజలో పాల్గొన్నారు. కమిటి సభ్యులు వెన్నబోయిన కృష్ణారావు, నంబూరి రమేష్, వడ్డెబోయిన నాగబాబు, ముద్రబోయిన నాగబ్రహ్మం, కాళంగి అశోక్, గోగుల వెంకటేష్, కోసూరి ఉపేందర్, లింగం మహేష్, బోయిన కిరణ్, బోయిన నాగరాణి, కోసూరి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా వైరా మండలం స్టేజి పినపాక వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే తోపాటు సర్వీస్ రోడ్ ని పరిశీలించిన పొంగులేటి



సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్ :- స్టేజి పినపాక నుండి కేజీ సిరిపురం వరకు గల రెండు కిలోమీటర్ల మేర గుంటలు పడ్డ రోడ్డు రిపేర్ చేయాలని గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులకు సూచించిన పొంగులేటి. ఖమ్మం నుండి వేంసూరు వరకు రైతులకు ఇబ్బంది లేకుండా ఇరువైపులా సర్వీస్ రోడ్డు మంజూరు చేసామని తెలిపిన.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఖమ్మం టు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ దివ్య, కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నాయకులు మచ్చా బుజ్జి, కూరాకుల ప్రసాద్, మొక్క గోపాలకృష్ణ, నాగు, తెల్లూరి వీరయ్య, కూరాకుల రాంబాబు, సుల్తాన్ శ్రీను, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తడికమల్ల బాబు, పాల్గొన్నారు

# శ్రీ ఆదర్శలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



చింతకాని సూర్య మేజర్ న్యూస్: చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయనీలు బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ ఆట, పాటలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మనోజ్,ప్రసాద్

**-కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన**

**-మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి గురువారం మండలం లో విస్తృతంగా పర్యటించారు. కోరట్లగూడెంలో గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మనోజ్,ప్రసాద్ ల కుటుంబాలను పరామర్శించారు. చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గువ్వలగూడెం లో ఇటీవల మృతి చెందిన గొగినేని పుల్లయ్య,నర్సయ్య ల కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ను పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, శాఖమూరి సతీష్, మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, కొండా కనకప్రసాద్, కోటారి ప్రసాద్, చావా వంశీ, మాదాసు ఆదాం, బచ్చలకూరి శ్రీనివాసరావు, పొట్టపెంజర నాగులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.... మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ అనారోగ్య కారణాల రీత్యా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 92 మంది లబ్ధిదారులకు గాను 29 లక్షల 73,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు...

# కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**-కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 25 :** ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం కల్లూరు మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు మున్సిపాలిటీ ప్రాంతంలో మైనారిటీ సంక్షేమ శాఖచే 75 లక్షలతో నిర్మించిన షాదీఖాన భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జూనియర్ కళాశాలకు 3.5 కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం అనే కుగ్రామంలో పుట్టిన తాను, ఇదే కళాశాలలో విద్యార్థిగా చదువుకున్నానని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 10వ తరగతి తర్వాత ఇంటర్ లో చదివేందుకు సైకిల్ మీద కళాశాలకు వస్తూ ఇంటర్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. గతంతో పోలిస్తే నేడు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో ఉన్న కుటుంబాలలో 90 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వారై ఉంటారని అన్నారు. తల్లిదండ్రుల తాపత్రయం, కష్టం పిల్లలు అర్థం చేసుకుంటే జీవితంలో రాణించే ఆస్కారం ఉంటుందని అన్నారు. జీవితంలో మనం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావడమే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడాలని సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సొంత ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. విద్యా శాఖలో పెను మార్పులు తీసుకుని వస్తున్నామని, సీఎం స్వయంగా విద్యాశాఖ తన వద్ద ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఆర్థిక వ్యవస్థ సహకరించక పోయినా గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, 75 నుంచి 80 కోట్లతో ఏ.టి.సి. సెంటర్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను విద్యాశాఖ క్రింద చేపట్టామని అన్నారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని, డిజిటల్ తరగతులకు మెటీరియల్ మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రాబోయే కొద్ది రోజులలో శాశ్వత హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థి జీవితంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఇంటర్ లో బాగా చదివితే మంచి ఇంజనీరింగ్, మెడికల్, ఇతర వృత్తి నైపుణ్య కళాశాలలో సీటు లభిస్తుందని , దీని వల్ల విద్యార్థికి మంచి కెరియర్, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుత సమయం చాలా కీలకమైందని దీనిని విద్యార్థులు బాగా ఉపయోగించుకొని బాగా చదువుకోవాలని అన్నారు. హాస్టల్ భవనం ప్రతిపాదనలు, డిజిటల్ తరగతులకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసే దిశగా జిల్లా యంత్రాంగం తరపున చర్యలు తీసుకుంటామని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ అన్న అంటే నేను ఉన్నా అంటూ అనునిత్యం ప్రజలలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి మంత్రివర్యులు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనం, ఫర్నిచర్ మంజూరు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మనం ఎలా ఎక్కడ పుడుతున్నామో మన చేతిలో ఉండదని, మన భవిష్యత్తు మాత్రం మన చేతుల్లోనే ఉంటుందని అన్నారు. ఈరోజు స్టేజ్ పై ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి నేడు ఈ



స్థాయికి చేరుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని భవిష్యత్తు లో మంచి స్థాయికి చేరుకోవాలని, పిల్లలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పిస్తామని, లెక్చరర్ల మాట వింటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలను చూసి కష్టపడితే బాగుపడతామని ఆలోచన ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని అన్నారు. ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని, కష్టపడి సాధన దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం కల్లూరు లో 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ లైబ్రరీ భవనం, రీడింగ్ రూం నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. కల్లూరు మార్కెట్ యార్డ్ లో బతుకమ్మ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ దేవి, కల్లూరు మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీ పోస్ట్ సాధించిన అఖిల్

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** దృఢ సంకల్పం అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఆ యువకుడు నిరూపించాడు. మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన పాపినేని అఖిల్ గ్రూప్-1 ఫలితాలలో సత్తా చాటి డీఎస్పీ పోస్టును సాధించాడు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన అఖిల్ ఒకటవ తరగతి నుంచి మూడో తరగతి వరకు స్వగ్రామం లోనే చదివాడు. నాల్గవ తరగతి నుండి నుంచి ఐదవ తరగతి వరకు ఖమ్మంలోని మౌంట్ ఫోర్ట్ లో చదవగా, ఆరు నుండి పది వరకు ఖమ్మం న్యూ విజన్ లోను, ఇంటర్మీడియట్ విద్యను విజయవాడ నారాయణ లో కళాశాలలో పూర్తి చేశాడు. బీటెక్ లో కెమికల్ ఇంజనీరింగ్ ను వరంగల్ నిట్ లో పూర్తిచేసి ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా కొన్నాళ్లు పనిచేసి, సివిల్స్ సాధించాలని రెండుసార్లు ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత గత ఏడాది నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలు రాయగా, ఆ ఫలితాలను బుధవారం ప్రకటించడంతో అఖిల్ రాష్ట్రస్థాయిలో 314 ర్యాంకు సాధించి డీఎస్పీ పోస్టుకు ఎంపికయ్యాడు. గ్రామస్తులు, మండల స్థాయి అధికారులు అఖిల్ కు అభినందనలు తెలిపారు.



## జల్లేపల్లి వృద్ధాశ్రమానికి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా 25 వేల నగదు బహుకరణ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో కల్వరి మహిమా స్వరం చర్చి వృద్ధాశ్రమానికి పి ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా 25 వేల రూపాయల నగదును గురువారం నాడు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంస్థ నిర్వాహకురాలు వసంతమ్మకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అందజేసి నారు. సంస్థ నిర్వాహకులను అభినందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో పోట్ల కిరణ్ కుమార్, నాగండ్ల ప్రసాద్, దడిదల రమేష్, చిప్పరపల్లి రమేష్, తురక వేణు, తదితరులు పాల్గొన్నారు.



## మాకు న్యాయం చేయండి

**- రోడ్డు ప్రమాదం సమయంలో బంగారం నగలు మాయం చేశారు**

**- విలేకరుల సమావేశంలో బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మీ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** టూ వీలర్ పై వెళ్తున్న నన్ను, బోడేపుడి నరేష్ ను కారుతో ఢీకొట్టి, మాకు తీవ్ర గాయాలైన ఘటనలో కేసు నమోదైనప్పటికీ తిరిగి కేసు క్లోజ్ చేయడం వల్ల మాకు న్యాయం జరగలేదని, ఇంటూరి ధనలక్ష్మీ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇంటూరి ధనలక్ష్మీ మాట్లాడుతూ... అక్టోబర్ 14, 2022న వైరా బ్రిడ్జి పై టూ వీలర్ తో వెళ్తున్న మమ్మల్ని వెనుకనుంచి కారు ఢీ కొట్టి యాక్సిడెంట్ జరగడం వలన మూడు దంతాలు ఊడిపోయి కాలు ఫ్యాక్చర్ అయి, తలలో రక్తం గడ్డకట్టి స్పృహలో లేని మమ్ములను అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడని తెలిపారు. చేయించుకోవడానికి గాయపడిన మాకు వైద్యం కు 5లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి, న్యాయం చేయాలని వేడుకుంది. యాక్సిడెంట్ చేసిన కారులోని ఓ మహిళ అంబులెన్స్ లో హాస్పటల్ వరకు వచ్చిందని, మా బ్యాగులు వస్తువులు అన్నీ కూడా అంబులెన్స్ డ్రైవర్, అంబులెన్స్ లో వచ్చిన మహిళ వద్ద ఉన్నాయని, వాటికి సంబంధించిన సిసి ఫుటేజ్ లో కనిపిస్తున్న కూడా పోలీసులు వారిని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు లక్షల వరకు ఖర్చు అయిందని బంగారం నగలు పోయి నష్టానికి గురయ్యామని, బంగారం నగలు చోరీ చేసిన వారిపై, అంబులెన్స్ లో వచ్చిన మహిళపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగేవరకు ఎంతవరకు అయినా పోరాడుతామని అన్నారు.



# పత్తి రైతులను ఆదుకోవాలి....

## -ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలి....

## -సీపీఎం డిమాండ్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం రూరల్ రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలకు పత్తి,మిర్చి, వరి,పెసర పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు.మండలంలోని కస్నాతండా,తనగంపాడు గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... ఆరుగాలం పండించిన పంట నేలపాలు కావడంతో రైతుల బాధ వర్ణనాతీతం అన్నారు.ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నారని,అందులో ప్రత్యేకంగా వ్యవసాయ శాఖ మంత్రి ఖమ్మం జిల్లాలో ఉన్నారని కానీ, రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో అంచనాలు వేసి రైతులను ఆదుకోవాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు.రైతులు ఎకరానికి 50వేల రూపాయల చొప్పున పెట్టుబడి పెట్టారని,పంటలు పూర్తిగా దెబ్బతిన్నందున రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ప్రభుత్వం అర్థం చేసుకొని రైతులకు తగురీతిలో నష్టపరహారం అందించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సీపీఎం,రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,మండల అధ్యక్ష,కార్యదర్శులు తోట పెద్ద వెంకటరెడ్డి,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పలు ప్రజా సంఘాల నాయకులు భూక్య నాగేశ్వరరావు,వడ్లమూడి నాగేశ్వరరావు,కొండం కరుణాకర్,పొన్నం మురళీకృష్ణ,అవిరేణి గురవయ్య,నాగరాజు,పొన్నం భాస్కరరావు,ఏలూరు నాగేశ్వరరావు,మారుతి ఉపేందర్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ దిన్..ఏక్ గంట సేవకు రెడీ



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం ఆనందమని, ప్రజలు తమ పరిసరాల పరిశుభ్రత పై బాధ్యత కలిగి ఉండాలని ఎంపీడీవో షేక్ షీలా సాహెబ్ పిలుపునిచ్చారు. గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీస్, గ్రామపంచాయతీ కార్యాలయం, వద్ద స్వచ్ఛతహి సేవ 2025లో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్ స్వచ్ఛత కార్యక్రమం లో సందర్భంగా ఎంపీడీవో స్వచ్ఛతహి సేవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా 10 రోజుల పాటు శ్రమదానం కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు . పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండగలమని, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దీనితో పాటు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాల వద్ద పచ్చదనం పెంపు, పారిశుద్ధ్యం నిర్వహించాలని ఆదేశించిందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ అందరి బాధ్యతగా ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఈజీఎస్ ఏ పి డి, శ్రీదేవి, ఏపిఓ నరసింహారావు , టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది , తిరుమల పాలెం గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## దొంగల తిరుపతిరావు కుటుంబాన్ని పరామర్శించిన

### - మాజీ ఎంపీ నామా



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 25 ఖమ్మం నగరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిపిఎం పార్టీ టేకులపల్లి నాయకులు దొంగల కోటయ్య ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు. ఈ కార్యక్రమంలో దొంగలకోటయ్య కుటుంబ సభ్యులు భార్య విజయ కుమారుడు దొంగల తిరుపతిరావును పరామర్శించారు వారి వెంట బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్, మాధవరావు, వాకదాని కొండలు, జ్యోతి, చిత్తారు ఇందు సిపిఎం నాయకులు గాలి వెంకటాద్రి, జట్ల ఆనందరావు, కత్తుల అమరావతి, గాలి అంజయ్య, ధనియాకుల నాగేశ్వరరావు, కోరిన్ని వెంకటేశ్వరరావు, తోట నాగరాజు, పందుల నాగమణి, తిప్పర్తి నరసింహారావు, నర్సనేని పురుషోత్తమరావు, పోతురాజు వెంకటి, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## అత్యంత వైభవముగా అట్ల బతుకమ్మ వేడుకలు



ఖమ్మం-సూర్య మేజర్ న్యూస్ ఖమ్మం నగరంలో గురువారం విజయనగర్ కాలనీ 56వ డివిజన్ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో ఐదవరోజు అట్ల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవముగా జరుపుకున్నారు . మహిళందరూ భారీగా తరలి రావడం తో ఆ ప్రాంతం ఆహ్లాదకరంగా మారింది . చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ ఉయ్యాల పాటలతో , చప్పట్లు ఆటలతో , కోలాటాలతో ఆడుకోవడం జరిగింది . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## వైరా సబ్ స్టేషన్ లో నూతనంగా నిర్మించిన 33KV ఇంటర్ లింకింగ్

### -మరియు ఇన్&ఔట్ కొత్త లైన్ ప్రారంభించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్



సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:- అసిస్టెంట్ ఇంజనీరింగ్ వారి కార్యాలయం నందు నూతనంగా నిర్మించిన 33KV ఇంటర్ లింకింగ్ మరియు ఇన్&ఔట్ కొత్త లైన్ ఛార్జింగ్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.వైరా పట్టణంలోని కరెంటు సమస్యలు విపరీతంగా వస్తున్న సందర్భంగా గతంలో తల్లాడ నుంచి సప్లై తీసుకోవడం జరుగుతుంది తద్వారా అనేక టెక్నికల్ ఇష్యూలు రావడం వల్ల కరెంటు అంతరాయం కలుగుతుంది అంతరాయం కలగకుండా ఇప్పుడు నూతనంగా కుర్నవల్లి, కొణిజర్ల, మీదగా మరో కొత్త ఛార్జింగ్ లైన్లను అనుసంధానం చేసే కరెంటు అంతరాయాన్ని అధిగమించెదగమించినందుకు ముఖ్యంగా సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు నిరంతరం ప్రజలకు కరెంటు అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుండి నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ప్రజలకు ఎక్కడ విద్యుత్తుల అసౌకర్యం కలగకుండా నిరంతరం ప్రజలకు కరెంటు అందించాలని సిబ్బందిని కోరుతూ నిరంతరం అందుబాటులో ఉండాలని తెలియజేసినారు అదేవిధంగా ఈరోజు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ తో పాటు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందించడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రజలకు అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను... కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, బిడికె రత్నం, మచ్చ బుజ్జి, పాలేటి నరసింహారావు, దర్నా రాజశేఖర్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, నార్సనేని అశోక్, జవ్వాజి నాగరాజు, తెళ్ళూరి వీరయ్య, గరిదేపల్లి వెంకటేశ్వర్లు, రావూరి అజయ్, మరియు విద్యుత్ %ఐజు% బండి శ్రీనివాస రావు, %ూఐజు% పోతగాని కిరణ్ కుమార్, %ాజు% పచ్చిగల్ల సుందర్ కుమార్, లైన్ మ్యాన్ కర్లకంటి శ్రీనివాస రావు, మరియు సిబ్బంది, ఎల్వర్లు, తదితర పాల్గొన్నారు...

## సహకార బ్యాంకు, నందు ఘనంగా బతుకమ్మ సంబరాలు



సూర్య ప్రతినిధి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, ఖమ్మం ప్రధాన కార్యాలయం నందు అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మహిళా ఉద్యోగులు బతుకమ్మను వివిధ రకాల పూలతో అమర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆటపాటలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో వి.ఎన్. ఆదిత్య గారు, డైరెక్టర్ పునుకొల్లు రామబ్రహ్మం ,బ్యాంకు ఉన్నతాధికారులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో...టీఏసీ సభ్యుల సమావేశం

సూర్య ప్రతినిధి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.. టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులు గురువారం సమావేశమయ్యారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవల కోసం..189 టవర్ల అవసరముందని టీఏసీ కమిటీ, సంబంధిత అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో..ఎంపీ ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు. బీఎస్ఎన్ఎల్ మెరుగైన నెట్వర్క్ విస్తరణ కోసం..ఎంపీ గారి ఆధ్వర్యంలో ముందుకెళతామని టీఏసీ సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు.. కొప్పుల చంద్రశేఖర్, టీఏసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, అమరవాడి సత్యనారాయణ రెడ్డి, బానోత్ రంజిత్ నాయక్, మచ్చా రామారావు, పల్లెల రామ లక్ష్మయ్య గౌడ్ పాల్గొన్నారు.



# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు....

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్.....**

ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం లో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భగత్ వీడు గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి మండలం మంగలి తండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంగలి తండ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 లక్షల 50 వేల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, ఈరోజు అదనంగా మరో 15 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు .కోటి 63 లక్షల రూపాయలతో మంగళి తండా నుంచి దుబ్బ తండ వరకు బీటి రోడ్డు మంజూరు చేసుకున్నామని, త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మంగళి తండా గ్రామానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. అనంతరం మంత్రివర్యులు ఈశ్వర మాదారం గ్రామంలో 10 లక్షలతో, తళ్లగడ్డ తండా గ్రామంలో 10 లక్షలతో, పెరిక సింగారం గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భగత్ వీడు గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. పెరికసింగారం గ్రామంలో మంత్రి బతుకమ్మ, కోలాటం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఇఇ పవార్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో రామచంద్ర రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి వాణి, ఇరిగేషన్ డిఈ రత్నకుమారి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, ఆఫీస్ ఉద్దీన్, బజ్జురి వెంకట్ రెడ్డి, సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, జూకూరు గోపాలరావు, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మోదుగు వీరభద్రం, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, బర్మవతు రవి, తేజ వత్ రాజు తదితరులు పాల్గొన్నారు.











# చిమ్మపుడి ఎస్సీలకు గత 50సంవత్సరాలుగా సర్పంచ్ ఎంపీటీసీ పదవులు నోచుకోని వైనం

**రఘునాథపాలెం**




**సూర్య మేజర్ న్యూస్** సెప్టెంబర్ 25 రఘునాథపాలెం చిమ్మపుడి గ్రామం ఈ రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి ప్రభుత్వాలు చెప్పినా అది ఛిమ్మపూడి ఎస్సీలకు అందని ద్రాక్షగా మిగిలి పోతుంది నేను ఒక దళిత సామాన్య పౌరుడిగా మీడియా ముఖంగా తెలియ పరుచుతున్నాను నాకు ఊహ తెలిసినప్పటి నుంచి మా గ్రామానికీ గాని కోటపాడు గ్రామానికి గాని ఇన్ని పర్యాయాలు ఒక సర్పంచ్ ఎంపీటీసీ ఉప సర్పంచ్ పదవులు అర్బన్ లో గాని రఘునాథపాలెం మండలంలో నోచుకోని గ్రామాలు ఇవే చిమ్మపడి గ్రామానికీ సర్పంచ్ ప్రాతినిధ్యం వహించిన వారిలో నాకు ఉహ తెలిసిన దగ్గర నుండి గాదె వీరారెడ్డి ఓసి .10 సం..లు, పొద్దుటూరి సురారెడ్డి ఓసి .15 సం.. లు, పొద్దుటూరు పుల్లమ్మ 5సం..లు, దొంతు సత్యనారాయణ బిసి 5సం.. లు, తూము సత్యవతి బీసీ 5సం.. లు రాగా లక్మయ్య ఎస్టి 1సం..లు రాగా, ఎల్లమ్మ ఎస్టీలు 4సం..లు, గొర్రె కృష్ణవేణీ బీసీలు 5సం..లు ఇలా పాలించారు కాని ఈ రోజు వరకూ ఒక ఎస్సీలు రెండు గ్రామాలకు ప్రథమ పౌరుడిగా గాని ఎంపీటీసీ గాని ఉప సర్పంచ్ గా కాని పదవల్లో లేక పోవటం మా ఎస్సీలకు అందని ద్రాక్ష గా మిగులుతుంది

# రైల్వే కాలనీలో...అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు..

## ఐదో రోజు ఘనంగా అట్ల బతుకమ్మ వేడుక

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 25**

ఖమ్మం మహానగరంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని రోడ్ నెంబర్,3,4లో బతకమ్మ సంబరాలు వేడుక వైభవ్వేత్తంగా అంబరాన్ని అంటే విధంగా ఆడపడుచులు వేడుకలు జరుపుకున్నారు. గురువారం ఐదో రోజు అట్ల బతుకమ్మ వేడుకలలో భాగంగా ఆడపడుచులు అందమైన వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి తమ భక్తిని చాటుకొని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపడుచులు రైల్వే కాలనీలోని మహిళా మణులు అందరూ పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరం వేడుక వద్దకు చేరుకొని కోలాటం నృత్యాలతో ఆటపాటలతో ప్రత్యేకమైన డాన్సులు వేస్తూ ఆడపడుచులు వేస్తున్నటువంటిఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మహిళా మణులుప్రత్యేకంగా ముస్తాబై వివిధ రకాల పూలను సమీకరించి ప్రత్యేకమైనటువంటి బతుకమ్మను అలంకరించి ప్రతి ఒక్కరు కూడా ప్రకృతిని ప్రసాదించే పువ్వుల నుంచి బతకమ్మను పేర్చి తమ ప్రత్యేకతను చాటుకొని వేడుకలు వద్దకు బతుకమ్మను తీసుకొని వైభవంగా మహిళా మణులు వచ్చారు. ఈ సందర్భంగా బతుకమ్మపై ఆడపడుచులు పాడుతూ ఆడుతూ చేస్తున్నటువంటి సంబరాలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రైల్వే కాలనీలోని ప్రముఖ కమిటీ సభ్యులు కాలనీవాసుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బతకమును అలంకరించిన వారిలో మొదటి బహుమతి రెండో బహుమతి తృతీయ బహుమతులను ఇచ్చే విధంగా కమిటీ వారు నిర్ణయించారు. ఈ సందర్భంగా మొదట రోజు పూలతో బతకమ్మను ప్రత్యేకంగా అలంకరించి తమ భక్తిని సాటుకున్న వారిని ముగ్గురుని జడ్జీలు ప్రకటించే విధంగాఏర్పాట్లు చేశారు. అదేవిధంగా ఈనాడు ఐదో



రోజు అట్ల బతుకమ్మ వేడుక సందర్భంగా మరో ముగ్గురుని ప్రత్యేకంగా బతక మన పేర్చిన వారిని జడ్జీలు నిర్ణయిస్తారు. అంతేకాకుండా చివరి రోజు తొమ్మిదవ రోజు మరో ముగ్గురిని ప్రత్యేకంగా బతుకమ్మను పేర్చిన వారిని సెలెక్ట్ చేసి మొత్తం మూడు రోజులపాటు మూడు బహుమతులు చొప్పున ప్రత్యేకంగా బతకమ్మను అలంకరించినటువంటి మహిళలను ఎంపిక చేసి వారికి రైల్వే కాలనీ కమిటీ ప్రముఖులు ఆధ్వర్యంలో కాలనీవాసులు ఆధ్వర్యంలో మహిళా మణులు ఆధ్వర్యంలో బహుమతులను అందించనున్నారు. ఈ సందర్భంగా వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు. చిన్నలు పెద్దలు వృద్దులు పురుషులు కూడా మహిళా మణులతో పాటు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సంబరాలను జరుపుకున్నారు. గత ఐదు రోజులుగా జరుగుతున్న వేడుకలురైల్వే కాలనీలో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రైల్వే కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 26, సెప్టెంబర్ 2025

# భద్రాచలంలో జరభద్రం

## –ప్రేక్షకుల భద్రత మరిచి ధనార్జనే ధ్యేయంగా థియేటర్ల నిర్వహణ..






భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలంలో సినిమా థియేటర్లు నిబంధనలను, ప్రేక్షకుల భద్రతను గాలికి వదిలి ధనార్జనే ధ్యేయంగా ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. సినిమా థియేటర్లలో భద్రతలుతెలియజేస్తూ ప్రేక్షకులు థియేటర్లకు ప్రవేశించే ముందు సూచనల ద్వారా అగ్నిప్రమాదాలు లేదా ఇతర ప్రమాదాల విషయాలలో ఏ విధంగా తప్పించుకోవాలని,దానిని అరికట్టడంలో థియేటర్లు నిర్వహిస్తున్న పాత్రపై చిన్న డాక్యుమెంటరీ ప్రదర్శించాలి. అదేవిధంగా అత్యవసర విభాగాలైన టెలీఫోన్ నెంబర్, ఆసుపత్రులు,పోలీసు స్టేషన్, అగ్నిమాపక శాఖ, తదితర ఎమర్జెన్సీ సర్వీసుల నెంబర్లు స్లైడ్ ద్వారా, సూచన బోర్డుల ద్వారా ప్రదర్శించాలని సుప్రీం కోర్టు నిబంధనలు ఉన్నా పాటించకపోవడం, సినీ ప్రేక్షకుల పట్ల థియేటర్ యాజమాన్యాల నిర్లక్ష్య ధోరణి తెలుస్తుంది. అదేవిధంగా క్యాంటిన్లో లీగల్ మెట్రాలిటీ యాక్ట్ 2009 మరియు లీగల్ మెట్రాలజీ ప్యాకెజీలు కారణమని ఆరోపిస్తున్నారు. కమోడిటీ రూల్స్ 2011 ప్రకారం నిర్దేశించబడిన సంబంధిత నిబంధనలను అనుసరించి యాజమ్యాంల కానీ, క్యాంటీన్ లీజ్ హోల్డర్లు కానీ నిర్వహించాలి. అయితే ఆ నిబంధనలను గాలికి వదిలి వారు చెప్పిందే వేదంగా, వారు నిర్ణయించిన రేట్లను అమ్ముతూ ప్రేక్షకులను నిలువునా దోచుకుంటున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇది ఏమిటని అడిగినల థియేటర్ యాజమాన్యం దాడులకు దిగబడుతుందని ఆరోపణలు లేకపోలేదు. ఈ క్యాంటిన్లో క్వాలిటీ లేని తినుబండారాలు అమ్ముతున్నా ఇటు ఫుడ్ ఇన్స్ పెక్టర్లు కానీ, ఆటు మెట్రాలజీ అధికారులు కానీ తొంగి చూడడం లేదని, అధికారులతో థియేటర్ల యాజమాన్యాలకు ఉన్న సత్సంబంధాలకు దీనికి భారీ ప్రాజెక్టు సినిమాలు విడుదల సమయంలో నిబంధనలకు గాలికి వదిలి టిక్కెట్ల రేట్లను ఇష్టారాజ్యంగా అమ్ముతున్నారని, బ్లాక్ మార్కెట్ను ప్రోత్సహిస్తూ అధిక ధరలకు విక్రయిస్తు ప్రేక్షకుల ప్రాణాలు గాలిలో పోయే పరిస్థితిని యాజమాన్యం చేస్తుంది. నిబంధనల ప్రకారం వెహికల్ పార్కింగ్ ఫీజులు కాకుండా వాళ్ల ఇష్టానుసారం అధిక ధరలు వసూలు చేస్తున్నారని, సినిమా మోజులో ప్రేక్షకులను నిలువునా దోచుకుంటున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. అదేవిధంగా' 'ప్రేక్షకులపై సినిమా థియేటర్ సిబ్బంది ప్రవర్తిస్తున్నారని, మర్యాదలేకుండా ప్రేక్షకులను అవమానకరంగా మాట్లాడుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రతి 50 మంది సభ్యులకు ఒక డబ్ల్యూసీ మరియు ఒక మూత్ర విసర్జన, ప్రతిలింగ ప్రత్యేక ఉపయోగం కోసం తక్కువగాఅందించాలి. కానీ థియేటర్ చీటి కెపాసిటీలను బట్టి ఏర్పాటు చేయాల్సిన మూత్ర విసర్జనశాల ఏర్పాట్లు కూడా లేకపోవడం దారుణమని ఆరోపిస్తున్నారు. ప్రేక్షకులు విరామ సమయంలో థియేటర్ లో మూత్ర విసర్జన శాలను ఉపయోగించాలంటే నరకయాతన అనుభవిస్తున్నారని,దీనిపై తక్షణమే అధికారులు స్పందించి థియేటర్ కు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అదేవిధంగాశుభ్రత పాటించడం లేదని, స్థానిక అధికారులు క్షేత్ర పరిశీలన చేసి థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**–కొరవడిన అధికారుల తనిఖీలు....**

కనీస నిబంధనలు పాటించని సినిమా థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బుధవారం సినిమా థియేటర్ ముందు ప్రేక్షకులు ఆందోళనలు చేశారు. సినిమా థియేటర్ యాజమాన్యాలు ప్రేక్షకులను దోచుకుంటున్నాయని, వెహికల్ పార్కింగ్ రూ.20 వసూలు చేస్తున్నారని, అదేవిధంగా తినుబండారాలు మూడింతలు రేట్లకు అమ్ముతున్నారని, టిక్కెట్ ధరలు హైద్రాబాద్ ధరలనుమంచి ఉన్నాయని, వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతూన్నాయి..

# ఐడిఓసిలో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు





కొత్తగూడెం ఆర్సి,సూర్య(మేజర్ న్యూస్)– దసరా సంబరాల్లో భాగంగా ఐదవరోజైన అట్ల బతుకమ్మ వేడుకలను గురువారం ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ సంఘాలు, సహకార బ్యాంకులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓల ఆధ్వర్యంలో సమిష్టిగా నిర్వహించగా, కార్యాలయ ఆవరణ బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ వస్త్రధారణలో సాంప్రదాయ పూల బతుకమ్మలను అలంకరించి, భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేశారు. అట్ల బతుకమ్మ ప్రత్యేకతగా వివిధ రకాల పిండివంటలు, అట్లతో అలంకరించి బతుకమ్మను తయారు చేయడం సంప్రదాయంగా కొనసాగుతుందని మహిళలు వివరించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ ఆడబిడ్డల సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పూల పండుగను తరతరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని అన్నారు. ఇలాంటి పండుగలు మహిళల ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలుగా నిలుస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన, తహసిల్దార్లు గన్యా , భగవాన్ రెడ్డి, స్వర్ణ లతా, స్వాతి బిందు, ఐడిఓసి అధికారులు, ఉద్యోగులు, సహకార సంఘాల ప్రతినిధులు, స్థానిక మహిళా సంఘాలు

# నేడు చాకలి ఐలమ్మ 130 వ జయంతి



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణా తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత..చాకలి ఐలమ్మ 130 వ జయంతి నేడు. తెలంగాణా ఉద్యమకారిణిగా,తొలి భూపోరాటానికి నాంది పలికిన వీర వనితగా, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ జయంతిని 2022 నుండి తెలంగాణా ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తోంది. 1895 వ సంవత్సరం సెప్టెంబర్ 26 వ తేదీన వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్ణాపురం గ్రామంలో జన్మించారు.

# అంగన్వాడీల్లో స్వచ్ఛతాహికార్యక్రమం

## – పాల్గొన్న మున్సిపల్ కమిషనర్



అశ్వరావుపేటటౌన్,సూర్య(మేజర్ న్యూస్)– అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్, దొంతికుంట, నెహ్రూ నగర్, ఏఎస్ఆర్ నగర్ పలు ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు ఎల్లప్పుడూ చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, పిల్లలకు తల్లులకు సకాలంలో అందించే పౌష్టిక ఆహారం సక్రమంగా అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– బతుకమ్మ సంబరాలులో భాగంగా గురువారం తహశీల్దార్ మణిదర్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం బతుకమ్మను ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మను ఆడుటకు బయలుదేరిన రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, లీలావతి,లావణ్య, యుడిసి కనక లక్ష్మి, జిపిఓ లక్ష్మణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గత మూడు రోజులుగా జరుగుతున్న దసర ఉత్సవాలలో భాగంగా భక్తులచే పూజలు అందుకుంటున్న అమ్మవారు గురువారం కాత్యాయనీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ క్రమంలోనే పలు సాంస్కృతిక కార్యక్రమాలను అమ్మవారి మండపం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం -పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**





**గుండాల సూర్య (మేజర్ న్యూస్)** -రాష్ట్రంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహమును అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను సాకారం చేసుకునే మంచి అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. దశల వారీగా పేద లందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును అందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇందిరమ్మ నమూనా గృహమును ప్రారంభించు కోవడం చాలా సంతోషకరమని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు.నియోజకవర్గానికి 3500 మంజూరు అవ్వగా పేదలకు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం వల్ల మరొక 1000 ఇల్లు అదనంగా మంజూరు చేయాలని రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్



రెడ్డిని కోరగా మరో వేయిళ్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన కొలతలు మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇంటి నిర్మాణా పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. పినపాక నియోజకవర్గంలోని అర్హులైనటువంటి ప్రతి పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లును దశల వారీగా అందరికీ మంజూరు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఖాసీం, ఎంపీడీవో బాలరాజు, ఏఓ వెంకటరమణ, ఎంపీఓ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎపిఓ రవితేజ, హౌసింగ్ ఏఈ డేవిడ్, ఎంఈ ఓ పార్వతి, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, సాయనపల్లి మాజీ ఎంపీటీసీ కల్తి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యమాచారి, ఖదీర్, అశోక్, ముత్తయ్య, అబ్దుల్ నబీ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**-ఉపాధి హామీ పనిముట్ల పంపిణీని చేసిన ఎమ్మెల్యే పాయం**

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఘనంగా స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు, పూలదండలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్ ప్ర వేశపెట్టారని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ పనులు లేని రోజుల్లో పేదలని ఆదుకునే విధం గా పని కోసం వలసలు వెళ్లకుండా నివసిస్తున్న గ్రామంలోనే ఉపాధి దొరికే విధంగా, గ్రామ అభి వృద్ధి పనులను ప్రోత్సహిస్తూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చిందని ఇందిరమ్మ ప్రభు త్వమని ఆయన తెలిపారు. ఒక రోజుకి అధికా రులు ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసిన వారికి రూ 307 లు వర్తిస్తాయని, 15 రోజుల్లో మీ ఖాతాలో డబ్బులు జమవుతాయని, పని చేసే ప్రదేశాల్లో త్రాగునీరు, సేద తీరేందుకు టెంట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న టువంటి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియో గపరుచుకోవాలని ఆయన తెలిపారు. మహిళ లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థికంగా భారం తగ్గుతుందని, ఇందిరా గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లు కరెంటు ఫ్రీ పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబం ఆర్థికంగా మెరుగుపడుతుందని ఆయన అన్నారు. అనంతరం గుండాల ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బందితో కలిపి బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు మనీష్ రెడ్డి, సందీప్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఈ మేరకు గురువారం ఆళ్లపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత నడిమిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల లొద్దిగూడెం గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో తహసిల్దార్ అనూష ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ 19 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఉపాధి హామీ పనిముట్లు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్ గారు ప్రవేశపెట్టారని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ పనులు లేని రోజుల్లో పేదలని ఆదుకునే విధంగా పని కోసం వలసలు వెళ్లకుండా నివసిస్తున్న గ్రామంలోనే ఉపాధి దొరికే విధంగా గ్రామ అభివృద్ధి పనులను ప్రోత్సహిస్తూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చింది ఇందిరమ్మ ప్రభుత్వమని అన్నారు.తదనంతరం రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొని నృత్యాలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్,యూత్ అధ్యక్షుడు వాసం శ్రీనాథ్, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, పాయం సత్యనారాయణ, ఉల్లోజు భరత్, కాంతు, సీనియర్ నాయకులు అతహర్, అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్,ఏవో అనిల్ కుమార్, సిడిపిఓ తార, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, మిషన్ భగీరథ డిఈఓ పద్మావతి, ఏఈ సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో జిల్లా అథ్లెట్ల కు రెండు పతకాలు



చుంచుపల్లి, సూర్య(మేజర్న్యూస్) అథ్లెటిక్ ఫెడరేషన్ అఫ్ ఇండియ ఆధ్వర్యంలో గుంటూరు, నాగార్జున యూనివర్శిటీ స్టేడియంలో బుధవారం ముగిసిన సౌత్ జోన్ నేషనల్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు 7 మంది తెలంగాణ రాష్ట్రనికి ప్రతినిత్యం వహించగా భద్రచలంకు చెందిన బి .పృద్విక కిడ్స్ జావెలిన్ త్రో లో రజిత పతకం,సక్ .అమ్రిన్ జవెలిన్ త్రో లో కాంశ్య పతకం గేలుపొందారని జిల్లా అథ్లెటికి అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .ఈ సందర్భంగా పతకాలు గెలుపొందిన క్రీడాకారులను, జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్, భద్రచలం ఆథ్లెటిక్ కోచ్ జన్ను గిరిప్రసాదలను జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి, జాతీయ కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహిత నాగపురి రమేశ్ ,జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధచులు జి .రాదా కృష్ణ అభినందించారు.

## విద్యార్థుల తల్లిదండ్రులచే ఆత్మీయ సమ్మేళనం.

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యానభ్యాసించే విద్యార్థులకు సంబంధించిన కళాశాల ప్రగతి నివేదికను వారి తల్లిదండ్రులకు అందించాలనే, ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒకేసారి నేడు విద్యార్థుల తల్లిదండ్రుల అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనదని కళాశాల ప్రిన్సిపల్ సులోచన గురువారం తెలిపారు. నేడు ఉదయం 10:30 విద్యార్థుల తల్లిదండ్రులచే, ఆత్మీయ సమ్మేళన ఏర్పాటు చేయడమైనదని , విద్యార్థులు తల్లిదండ్రులతో వచ్చి ,విద్యార్థుల ప్రగతి నివేదికలను తెలుసుకొని ,కళాశాల పురోభివృద్ధికి సలహాలు ,సూచనలు అందించాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు.

## స్వచ్ఛత సేవ కార్యక్రమంలో... జిల్లా కలెక్టర్



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామరెడ్డి ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, డి ఆర్ డి ఏ పిడి, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. యూనివర్సిటీ ప్రాంతంలో ఏపుగా పెరిగిన మొక్కలను, గడ్డిని తొలగించడంతోపాటు, పరిసర ప్రాంతాలని శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి, కోచ్ డానియల్, హాకీ అసోసియేషన్ ప్రతినిధులు ఇమామ్, బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు మట్టపర్తి రమేష్, శ్రీను, క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు సాయి నిరంజన్, టైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులు రమేష్, ఆర్చరీ అసోసియేషన్ ప్రతినిధులు కోచ్ కళ్యాణ్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆయనకో ప్రత్యేక స్థానం

-ప్రజల గుండెల్లో మమేకమైన కోరం సురేందర్





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి అభివృద్ధి పనులే లక్ష్యంగా ఆయనకో ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకొని నాటి నుండి నేటి వరకు నిత్యం ప్రజల్లోనే ఉంటూ ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మండలంలో అనేక అభివృద్ధి పనులను మంజూరు చేయించి ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్. టేకులపల్లి మండలంలో ప్రతి రోజు వీలైనంత సమయాన్ని ప్రజలకు కేటాయిస్తూ, ఎండా, వానా, రాత్రి, పగలు అనే తేడా లేకుండా, ఆరోగ్యం సైతం లెక్క చేయకుండా కార్యకర్తలకు అండగా ఉంటూ, దాదాపు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను సందర్శించిన కోరం సురేందర్. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి అవసరాలను అడిగి తెలుసుకుని, ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు. గురువారం టేకులపల్లి మండలం ఆర్సీపేట (పి), పాతర్ల గడ్డ గ్రామం, 9వ మైల్ గ్రామ పంచాయతీ, చుక్కాలబోడు గ్రామ పంచాయతీ, కోయగూడెం (పి), గంగాపురం గ్రామాలను సందర్శించిన ఆయన స్థానిక ప్రజలతో కలిసి కాలినడకన గల్లీ గల్లీ తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లో లెవెల్ చక్రటపు వంతెనలు నిర్మాణం కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరగా మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మా పల్లెల్లోకి వచ్చి మమల్ని అమ్మా, అన్నా అని ఆప్యాయంగా పలకరిస్తూ, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటూ, శుభకార్యాలకు, అశుభకార్యాలకు హాజరవుతూ, మంచి, చెడులను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్న మీకు కృతజ్ఞతలు అంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, భూక్యా సర్దార్, పోషాలు, బద్రు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారుల దాష్టికం.. రాత్రికి రాత్రే పత్తి చేను ధ్వంసం

-ఫారెస్ట్ భూముల పేరుతో అరాచకం

-లబోదిబోమంటున్న పత్తి రైతులు

-ఎమ్మెల్యే కాన్వాయి అడ్డుకొని రైతులు కన్నీరు రోదన





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఆళ్లపల్లి మండల కేంద్రంలోని రాయపాడు గ్రామానికి చెందిన ఊకే నాగేశ్వరరావు రైతుకు చెందిన పత్తి చేను పంట టేకులపల్లి రేంజ్ ముర్లపాడు బీట్ లోని గత 20 ఏళ్ల నుంచి సర్వే చేసిన ల్యాండ్ ఆర్వో ఎఫ్ ఆర్ పట్టా కలిగిన భూమిలో ఎండనక వానక గిరిజన రైతు సాగు చేసుకుంటున్న ఎకరం భూమిలో పత్తి పంటను సాగు చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా రాత్రికి రాత్రే ఎవరికి తెలియకుండా ఆరడుగులు పెరిగిన పత్తి మొక్కలను పీకేసి నిర్ధారణంగా ధ్వంసం చేశారని అంతేకాకుండా పట్టా భూమిలో ఉన్న పత్తి చేను మొక్కలు కూడా తీసేసినట్టు గురువారం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై గత 20 సంవత్సరాల నుంచి భూ వివాదాలు లేకుండా అదే భూమిలో సాగు చేసుకుంటూ రెవెన్యూ రికార్డుల ప్రకారంగా పొదిషన్లో ఉన్న గిరిజన రైతుల పంటలను ధ్వంసం చేయడం చట్ట విరుద్ధమని రాయపాడు రైతులు ఆరోపించారు. దీనిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆ రైతుకు ఎటువంటి నోటీసు పంపకుండా ఆకస్మికంగా పత్తి చేనులపై ఫారెస్ట్ అధికారుల దాడులు చేయడం గిరిజన వ్యవస్థనే నాశనం చేసే విధంగా ఉన్నట్లు గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఫారెస్ట్ చట్టాలు 20 సంవత్సరాల నుంచి కనబడని అటవీశాఖ అధికారులకు ఈరోజే ఈ పత్తి చేనులపై దాడులు ఏమిటని గిరిజన రైతులు ప్రశ్నించారు. తదనంతరం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే కాన్వాయి గిరిజన రైతు కుటుంబీకులు అడ్డుకొని సాగు చేసుకుంటున్న పత్తి పంట ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేయడంతో ఎమ్మెల్యేకి వారి సమస్యను కన్నీరుతో విన్నవించి ప్రార్ధయపడ్డారు. వెంటనే ఎమ్మెల్యే చరవాణిలో సంబంధిత అధికారులకు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో కలెక్టరేట్ కి వెళ్లి సమస్య పరిష్కారం చేద్దామని రైతులకు తెలిపారు.



## తిరుక్కోళ్ళూవల్లూరు రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన పాయం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుక్కోళ్ళూవల్లూరు రామయ్య (పట్వారి రామయ్య) కొద్దికాలంగా అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందారు. గురువారం మండల పర్యటనకు వచ్చిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి రామయ్య చిత్రపటానికి పూలు జల్లి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యమాచారి, ఖదీర్, బుచ్చయ్య, అశోక్, కిరణ్, ముత్తయ్య, చాట్ల పద్మ గారు,శంకర్, బుచ్చయ్య, గణేష్,రవి, వెంకటేశ్వర్లు,చంటి, ఇమ్రాన్, చంద్రశేఖర్, రాజేష్, భద్రయ్య, పుష్ప రాజ్,రాజేష్, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## హాస్టల్ వర్కర్ల జీతాలు చెల్లించాలి



టేకులపల్లి, సూర్య(మేజర్న్యూస్)– గిరిజన ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన గిరిజన సంక్షేమ హాస్టల్స్, పోస్టుమెట్రిక్ హాస్టల్స్, మోడల్ స్కూల్ లలోపనిచేస్తున్న ,డైలీ వేజ్ వర్కర్స్, ఔట్సోర్సింగ్ వర్కర్స్, కాంట్రాక్ట్ వర్కర్స్ జీతాలు చెల్లించాలని పిడిఎస్ యు కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 12 నుంచి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, నిరవదిక సమ్మె చేపట్టారని, నిరవధిక సమ్మె చేపట్టి 13 రోజు చేరుకుందన్నారు. వర్కర్స్ వారి డిమాండ్ల కోసం సమ్మె చేయడం వల్ల, హాస్టల్ విద్యార్థులు చదువు కొనసాగించలేక, ఇంటికి పరిమితం కావలసిన పరిస్థితి నెలకొందని, కార్మికుల సమ్మె వల్ల హాస్టల్ నిర్వహణ ఆగిపోవడంతో ,విద్యార్థులకు భోజనం అందక పస్తులు ఉండవలసిన పరిస్థితి నెలకొందని అన్నారు. దీంతో విద్యార్థులు ఇంటి బాట పట్టారని, డైలీ వేజ్ వర్కర్స్కు 6 నెలల నుండి, ఔట్సోర్సింగ్ వర్కర్కు 10 నెలల నుండి జీతాలు చెల్లించలేదని, ఐటీడీఏ పరిధిలోని హాస్టల్లో పనిచేసే ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, డైలీ వేజ్ వర్కర్లు సమ్మెబాట పట్టార న్నారు. సెప్టెంబర్ 21 నుండి పాఠశాలకు, కళాశాలలకు. 28 నుండి ప్రభుత్వం సెలవులు ప్రకటించారు. సెలవులకు వారం ముందస్తుగానే వర్కర్స్ సమ్మె వల్ల, విద్యార్థులు ఇంటిదారి పట్టారన్నారు. దీంతో ఏజెన్సీలోని విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, సమ్మె చేస్తున్న వర్కర్స్ డిమాండ్ పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు గ్రంథాలయ పాలకుడు ఆర్ నాగన్న తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోనీ గ్రంథాలయ ఆవరణంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగిందని ఈ వేడుకలకు మండల మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొని సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# కుంజ ధర్మా ఆధ్వర్యంలోన ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు





భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– అంత్యోదయ ఏకాత్మ మానవవాద సిద్ధాంతాలకు రూపకర్తగా, బీజేపీకి పటిష్ట పునాదులు వేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలను భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో బస్టాండు ఆవరణ శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజ ధర్మా మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ 25 సెప్టెంబర్ 1916న జన్మించి, చిన్న వయసులోనే అనేక కష్టాలు ఎదు రైన విద్యలో ప్రతిభ కనబర్చారు. 1942లో ఆరెస్సెస్‌లో చేరి, 1951లో డాక్టర్ శ్యామప్రసాద్ ముకర్జీతో కలిసి భారతీయ జనసంఘానికి పునాదులు వేశారు. 1967లో పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, 1968లో తన ప్రాణాలు అర్పించే వరకు దేశసేవలో నిలిచారని ఆయన కొనియాడారు. ఏకాత్మ మానవవాదం అంత్యోదయ' ఆయన చూపిన శాశ్వత సిద్ధాంతాలు. అట్టడుగు వర్గాల అభ్యున్నతే ఆయన లక్ష్యం. నేటి బీజేపీ ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి పథకాలకూ ఆయన చూపిన మార్గమేనని, యువతకు ఉపాధ్యాయ్ జీవితం స్ఫూర్తి, బీజేపీకి ఆయన సిద్ధాంతాలు శాశ్వత మార్గానికి దీపం అన్నారు. నేటి యువతరం ఆయన త్యాగం, ఆలోచనలను మార్గదర్శకంగా తీసుకొని, సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరేలా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, పి. ఉపేందర్, పార్టీ సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడ సుబ్బరావు, బిజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్ నాయకుడు, పాణిపూరి శ్రీనివాస్, టైలర్ శ్రీనివాస్, వాటర్ ఫిల్టర్ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆదర్శాలతో బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి హాతిరామ్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు తేజావత్ శంభు నాయక్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. ఆయన రచించిన సిద్ధాంతాలనే ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టత కొరకు పాటుపడుతున్నారని, వికేంద్రికృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారంగా ఉండాలన్న ఆయన, భారతదేశం ఒక స్వతంత్ర స్వతంత్ర దేశంగా ఉండాలని భావించారని అన్నారు. ప్రజాస్వామ్యం, సామ్యవాదం , కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి భావనలపై భారతదేశం ఆధారపడి ఉండకూడదని భావించిన వారు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ధరావత్ ద్రౌసింగ్, మండల ప్రధాన కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, బానోతు రాజు, రాందాస్, ఉదయ్, లక్ష్మణ్, సుగుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు జుబ్బూరు రమేష్ ఆధ్వర్యంలో గురువారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాయకులతో కలిసి శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం దేవీ నవరాత్రుల్లో భాగంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన మండపంలోని శ్రీ కాత్యాయని దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు యన్నం శీను, ప్రధాన కార్యదర్శి నాగళ్ళ నరసింహారావు, కార్యదర్శులు పొదిలి రామకృష్ణ, బన్నె శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ జయంతి

**– మొక్కలు నాటిన చిలుకూరి రమేష్**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం దీన్ దయాల్ జయంతిని పురస్కరించుకొని సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో రమేష్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చిలుకూరి రమేష్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త,సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థవంతమైన నాయకుడని పేర్కొన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్, నిమ్మటూరి రామారావు, గుగులోత్ రాంబాబు, సిరిపురపు గోపాలరావు, వందనపు సుబ్బు, చిలుకూరి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాను పెంచాలి...ఇఫ్టూ

మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)– బీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా పెంచాలని ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో మణుగూరు జిఎం కార్యాలయం వద్ద గురువారం కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిఎం దుర్గం రామచందర్ కి వినతిపత్రం అందజేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాలో 15 శాతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో మణుగూరు జిఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులని గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి ఐఎఫ్‌టియు అనుబంధ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ సీతారామయ్య మాట్లాడారు. సింగరేణి లాభాలలో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికుల శ్రమ దాగి ఉందని గత సంవత్సరం తొలిసారిగా రూ5 వేలు ప్రకటించి అమలు చేసిన సంస్థ వాటికి తోడు కేవలం ఈ సంవత్సరం ఐదు వందల రూపాయలు మాత్రమే పెంచి మొత్తంగా ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే ప్రకటించటం కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించకపోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పందించి అన్ని విభాగల సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు, ఓబి వర్కర్లకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ప్రైవేటు వాహన డ్రైవర్లకు లాభాలలో 15 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేస్తుంటే సింగరేణిలో అమలు కాకపోవటం విచారకరమన్నారు. ఒప్పందాలు చేసిన సంఘాలు ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. లాభాలు వాటాలో కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయకుంటే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా ,ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సరోజ-రాంజీ దంపతులు

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– పట్టణ ఆంధ్రజ్యోతి విలేకరి కేవీ కుమార్తె వివాహ వేడుక పట్టణంలోని 24 ఫంక్షన్ హాల్లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాధావత్ సరోజా-రాంజీ దంపతులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అనుచరులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని పరిరక్షించాలి

-భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన సమాజాన్ని అందించాలి.
-ఏరియా జి ఎం రాంచందర్





మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)- స్వచ్ఛ భారత్ మిషన్ 2025 లో భాగంగా, దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన "స్వచ్ఛోత్సవ్ - స్వచ్ఛత హి సేవా 2025" కార్యక్రమం కింద, "ఒక రోజు -ఒక గంట -ఒక తోడు"అనే శ్రామదాన మరియు పరిశుభ్రతా కార్యక్రమాన్ని గురువారం మణుగూరు ఏరియా, ఏజెంట్ ఆఫీస్, పీకేఓసి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ప్రాంత స్థాయి అధికారులు, వివిధ విభాగాల అధికారి గణం, సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు.ఏజెంట్ ఆఫీస్ పరిసరాలు, ప్రజా ప్రదేశాల్లో శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జి యం మాట్లాడుతూ మనం చేసే చిన్నచిన్న శ్రామదానం,పెద్ద మార్పుకు దారి తీస్తుందని, స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను చేరుకోవడంలో సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ముందుందన్నారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన సమాజాన్ని అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు అత్యంత కీలకమవుతాయని పేర్కొన్నారు. ఏరియాలోని చెత్త, మురికిని తొలగించి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు.వృక్షారోపణ, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.ప్రజా ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించడం, ప్రతి ఒక్కరి దైనందిన అలవాటుగా మారాలన్నారు.కార్యక్రమంలో ఎస్వోటూ జి ఎం బి. శ్రీనివాస్ చారి, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి కే ఓ సి వీరభద్ర రావు , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట రామారావు, డీజీఎం సివిల్ శివప్రసాద్ , హెచ్వోడి క్వాలిటీ నాగ రమేష్ , ప్రాజెక్ట్ మేనేజర్ సౌరబ్ సుమన్ , ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , డి వై ఎస్ ఈ (సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్ ఇతర అధికారులు, పీకే ఓసి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా శ్రమధాన కార్యక్రమం



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- భారత ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జల శక్తి మంత్రిత్వ శాఖ, మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాలు అదే విధంగా సింగరేణి సంస్థ ఎన్.బలరామ్ సూచనల మేరకు ఈ నెల 17వ తేదీ నుండి నవంబర్ 2వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంలో గురువారం సి.ఈ.ఆర్ క్లబ్, రుద్రంపూర్ నందు సామూహిక శ్రమధాన కార్యక్రమం నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు.ఈ సంధర్భముగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తముగా అన్ని గనులు, డిపార్ట్మెంట్ల నందు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమము నిర్వహించుకుంటున్నామని,అందులో భాగముగా ఈ రోజు దేశమంతటా "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" అనే నినాధం తో పరసరాలను పరిశుభ్ర పరచుకోవటానికి శ్రమధాన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని, ఈ కార్యక్రమములో ప్రతీ ఉద్యోగి స్వచ్ఛందముగా ఈ కార్యక్రమములో భాగస్వామ్యులై ఆఫీసు, గనుల నందు, మన చుట్టూ ఉన్న పరిశుభ్ర పరచుకోవాలని తెలిపారు. ఈ శ్రమధాన కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఇతర సిబ్బంధితో కలసి సి.ఈ.ఆర్ క్లబ్, రుద్రంపూర్ చుట్టూ ప్రక్కల ప్రదేశాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె.గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, ఎస్.ఓ.ఎం ఎన్విరాన్మెంట్ టి. సత్యనారాయణ, రమణారెడ్డి మేనేజర్ ఫారెస్ట్రీ, ఎంవిటిసి మేనేజర్ జి.లక్ష్మణ్, ఇంచార్జ్ రెస్క్యూ అనంతరామయ్య, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



## పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి- సిపిఎం



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పేదలందరికీ ఇల్లు ఇంటి స్థలంఇవ్వాల్సిందేనని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. గురువారం పాల్వంచ టౌన్ స్థానిక మంచి కంటి నగర్ లో లో ప్రజా సమస్యల సర్వేలో భాగంగా జనరల్ బాడీ సమావేశం పీ, తులసి రామ్ అధ్యక్షత న జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఇంటి జాగాలు ఇండ్లు ఇవ్వలేదని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మాటలకే పరిమితం అయిందని అన్నారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో ఎన్నో వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని అందుకే సిపిఎం పార్టీ అన్ని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు నిర్వహించి అధికారుల దృష్టికి తీసుకుపోవటం జరుగుతుందని తెలిపారు. కార్పొరేషన్ అధికారులు కూడా బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇదే ధోరణి కొనసాగితే ప్రజలను సమీకరించి సమస్యలపై పోరాటం ఉధృతం చేస్తామని అవసరమైతే కార్పొరేషన్ ముట్టడి కూడా జరుగుతుందని హెచ్చరించారు. స్థానికంగా వీధిలైట్లు వెలగడం లేదని డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని రోడ్ల పక్కన చెట్లు పెరిగి విపరీతమైన దోమలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి, టౌన్ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కే సత్య, ఎస్ కే నిరంజన్, శాఖ కార్యదర్శి బి నరసింహ, బి కుమారి, యాకోబు, సీనియర్ నాయకులు బాసర నారాయణ, సోమలింగం, గుర్రం రాములు, సోమయ్య, సోనీ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రం ఉంచుకోవాలి

-మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ "ఏక్ గంట ఏక్ దిన్ ఏక్ సాత్" నినాదంతో పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జి. శ్రీనివాస్ (జిల్లా ఆడిట్ ఆఫీసర్) సూచించారు.గురువారం జగన్నాధపురం పెద్దమ్మతల్లి గుడి వద్ద చెత్త తొలగించి, మొక్కలు నాటి ప్రజల్లో చైతన్యం కలిగించడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, మన ఇంటి పరిసరాలు పరిశుభ్రతతో సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్య కరమైన సమాజంతోటి అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా ఇవ్వాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ సంకల్పం నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా, ఈసీ పుల్లయ్య, కార్యదర్శి కృష్ణవేణి, కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీను, టి ఏ శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఓ.జి సంబరాలు

-పవన్ కళ్యాణ్ అభిమానుల సందడి







మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- బీ తెలుగు చిత్ర సినీ పరిశ్రమలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజే వేరు.ప్రజలకు ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చి సక్సెస్ అయ్యి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు.రాజకీయాల్లో బిజీగానే ఉంటూ ఓ.జి చిత్రంలో నటించిన సినిమా సూపర్ హిట్టుగా నడుస్తుండడంతో పవన్ కళ్యాణ్ అభిమానుల ఆనందమే వేరు.ఓ.జి సినిమా మణుగూరులోని రెండు థియేటర్లలో ఆడుతోంది.తమ అభిమాన హీరో సినిమా భారీ విజయం దిశగా వెళ్తున్న క్రమంలో ఫ్యాన్స్ పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

**-ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ముజాహిద్**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులుగా ముజాహిద్ ఎన్నికయ్యారు.పవన్ కళ్యాణ్ అంటే కొండంత అభిమానంతో ఆయన అడుగుజాడల్లో ఆయన పేరుతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ...ప్రజల్లో అందరి అభిమానాన్ని సంపాదించుకున్న ముజాహిద్ అధ్యక్షులుగా,ఉపాధ్యక్షులుగా తుంగల వెంకటేష్, కార్యదర్శిగా సాయి,కోశాధికారిగా మధులను ఎన్నుకున్నారు. ఇదిలా ఉండగా ఇంతకాలం పవన్ కళ్యాణ్ సినిమా ఎప్పుడు వచ్చినా మణుగూరులో మొదటినుండి పవర్ స్టార్ అభిమానిగా,అధ్యక్షులుగా లింగాల వెంకట్ కొనసాగారు. పవన్ కళ్యాణ్ తొలి సినిమా నుండి పవర్ స్టార్ ఇమేజ్ ని పెంచి ఒక బ్రాండ్ క్రియేట్ చేసిన వెంకట్ గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతారని అందరినీ కలుపుకుని పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సేవా కార్యక్రమాలలో కూడా ముందుంటామని నూతన అధ్యక్షుడు తెలిపారు.

# సిపిఐ జాతీయ కమిటీ సభ్యుడుగా ఎస్.కె సాబీర్ పాషా ఎన్నిక

**- హర్షం వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులు**

**-స్వీట్లు పంపిణీ చేసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిపిఐ నాయకులు**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- పంజాబ్ లోని చండీగర్లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభల్లో జాతీయ సమితి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కే షాబీర్ పాష ఎన్నిక పట్ల రామవరం ఉన్నందాస్ బస్తిలో సిపిఐ నాయకులు స్వీట్లు పంపిణీ చేసుకొని హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం శాసనసభ్యులు, పేదల పెన్నిధి కూనంనేని సాంబశివరావు శిష్యుడుగా రాజకీయ ప్రస్థానం చేసి, పాత 12వ వార్డు రామవరం ఉన్నం దాస్ గడ్డ ,నేతాజీ బస్తి, బర్మా క్యాంప్ , నెహ్రూ బస్తి, నాగయ్య గడ్డ, లక్ష్మీ టాకీస్ ఏరియాలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ గా ప్రజా ప్రతినిధిగా తన ప్రస్తానాన్ని కొనసాగించిన ఎస్.కె సాబీర్ పాష సిపిఐ జిల్లా కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అంచలంచలుగా ఎదిగి కేంద్ర కమిటీ సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మా ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప పద్మ వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్య శ్రీనివాసులు అన్నారు. భవిష్యత్తులో మున్ముందు ప్రజల హృదయాలలో ఉన్న ఉన్నత పదవులను అధిరోహించి కొత్తగూడెం నియోజకవర్గానికి సేవలందించాలని వారు అభిలాషించారు. ఈ స్వీట్లు పంపిణీ కార్యక్రమంలో ఉన్నందాస్ గడ్డ వన్ ,టు శాఖా కార్యదర్శులు ఎస్కే జలీల్ ,తోగరు నరేంద్ర కుమార్, ఆటో యూనియన్ నాయకులు సంద శ్రీనివాస్, భూక్య మహేష్ ,భానోత్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి తగ్గింపుతో పరిశ్రమలకు, ప్రజలకు భారీ ఊరట

**-బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**






కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవపక్షం 2025 లో భాగంగా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా జిఎస్‌టి పై మేధావులు,వర్తక, వ్యాపారస్తులతో అవగాహన సదస్సును భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ ని కీర్తించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పేదలకు, మధ్యతరగతి, చిన్న తరహా పరిశ్రమలకు, నిత్యావసర వస్తువులకు, చిన్న తరహా, మధ్య తరహా, భారీ పరిశ్రమలకు అనేక విధాలుగా జీఎస్టీని తగ్గించి భారతదేశంలో ఉత్పత్తి అయ్యే వస్తువులను ఈ దేశ ప్రజలు క్రమం తప్పకుండా వినియోగిస్తే భారతదేశం త్వరలోనే ఆర్థికంగా ప్రపంచ దేశాలకు ధీటుగా తయారవుతుందని అప్పుడు ఈ దేశంలో పూర్తిగా పేదరికం పోతుందన్నారు. భారతీయ జనతా పార్టీ ముఖ్య లక్షణం సబ్కా సాత్,సబ్ వికాస్, సబ్కా విశ్వాస్,అని అన్నారు. ముఖ్యఅతిథి దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమలను మేకిన్ ఇండియా,స్టాండ్ అప్ ఇండియా, వంటి పథకాలతో యువతకు స్టార్ట్ అప్ కంపెనీలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని రాబోయే రోజులలో భారతదేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన దేశం అవుతుందని, దానికి సాక్ష్యం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న జాతీయ రహదారులు మనందరికీ కనిపిస్తున్నాయన్నారు. జిఎస్‌టి విషయంలో తీసుకున్న నిర్ణయం విప్లవాత్మకమైనదని ఈ నిర్ణయాన్ని దేశ ప్రజలందరూ హర్షిస్తున్నారని ఇది పేదల ప్రభుత్వమని, ఈ దేశ సంపదను అందరికీ అందేలా చూడడం భారత ప్రభుత్వ బాధ్యత అని దాన్ని ప్రధాని నరేంద్ర మోడీ నెరవేరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు జీవీకే మనోహర్రావు, సేవ పక్షం జిల్లా కన్వీనర్ సతీష్ కుమార్, కో- కన్వీనర్ గొడుగు శ్రీధర్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, జిల్లా నాయకులు జల్లారప శ్రీనివాస్,ఎమూరి శివ, భద్రాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, కొత్తగూడెం వర్తక సంఘం అధ్యక్షుడు కోదుమూరి శ్రీను,వివిధ వర్తక వ్యాపార సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మదయతో కార్మికులు బాగుండాలి

**-టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పి వి కే ఫైవ్ గని లో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మండప కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గమ్మ మండపాన్ని టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ , బాబు క్యాంపు మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రం గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆయన స్వయంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఏస్ నాయకులు వెంకటేశ్వర్లు , రాజయ్య ,సత్యనారాయణ ,మహేష్ , మండప కమిటీ సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని సింగభూపాలం గ్రామంలో చెవుల శ్రీను ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పేదల సొంత ఇంటి కలలను నెరవేర్చడమే లక్ష్యంగా అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రాబోయే 3 సంవత్సరాల్లో విడతల వారీగా 5 లక్షలు ఇస్తామన్నారు. ఇదే క్రమంలో ఎల్2 లో ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మిస్తామని, మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలతో కూడిన గృహాల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

## ఈ నెల 27న హైకోర్టు న్యాయమూర్తి జై శ్రీనివాస్ జిల్లా పర్యటన

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఈ నెల 27వ తేదీన జిల్లా కోర్టుకు హైకోర్టు న్యాయమూర్తి జై శ్రీనివాస్ రానున్న సందర్భంగా, అవసరమైన ఏర్పాట్లపై చర్చించుటకు గురువారం మధ్యాహ్నం జిల్లా కోర్టు హాలలో న్యాయమూర్తులు, న్యాయవాదుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని జిల్లా జడ్జి నిర్వహిస్తూ, హైకోర్టు న్యాయమూర్తి ప్రోగ్రాం సంబంధిత అన్ని ఏర్పాట్ల గురించి సమగ్రంగా వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, డిఎల్ ఎస్ ఏ కార్యదర్శి ఎం రాజేందర్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె కవిత, జూనియర్ సివిల్ జడ్జులు కె సాయి శ్రీ, బి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ వి పురుషోత్తమరావు, సీనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొని, హైకోర్టు న్యాయమూర్తి పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించి సూచనలు అందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు అందరూ తమవంతు సహకారం అందించాల్సిందిగా జిల్లా జడ్జి సమావేశంలో సూచించారు.



# లాభాల ప్రకటనలో యాజమాన్య నిర్ణయం పై గుర్తింపు సంఘం ఆగ్రహం

**-సింగరేణి లో మితిమీరిన సర్కార్ రాజకీయజోక్యం తో కార్మికులకు తీవ్ర నష్టం**
**- ఆవేదన వ్యక్తం చేసిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ**





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి వార్షిక లాభాల వాటా విషయం లో ప్రభుత్వం,యాజమాన్యం కలిసి కార్మికులను మోసం చేసిందని ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి మల్లికార్జున్ రావు పేర్కొన్నారు. గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో పీవీకే5 లో గురువారం ఉదయం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశం లో అయన మాట్లాడుతూ గడిచిన 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలు రూ 6400 కోట్లు నికరంగా సంస్థకు రాగా రూ 4వేల కోట్ల సంస్థ అభివృద్ధికై పక్కన పెట్టడం రాజకీయ కుట్రనే అని వివరించారు. మిగిలిన రూ 2360 కోట్ల నుండి కార్మికులకు 34శాతం వాటాగా రూ 819కోట్ల ప్రకటించారని, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అధిక లాభాలు వచ్చిన సరే కార్మికులకు మాత్రం పంచిన వాటా తగ్గింది అని ఇది రాష్ట్ర ప్రభుత్వం,యాజమాన్యం కలిసి కార్మికులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దిన్ని గుర్తింపు సంఘం ఎఐటియుసి గా తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం రూ 10వేలు ఇవ్వాలని గుర్తింపు సంఘం డిమాండ్ చేయగా వారికి రూ 5500 లు ఇచ్చి వారిని కూడా అవుమానపరిచారన్నారు. అదేవిధంగా సింగరేణి కార్మికులు ఏడుకుంటున్న ప్రధాన సమస్యలు పేర్క్ పై టాక్స్ యాజమాన్యమే భరించాలి అని కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చి ప్రతి కార్మికుడికి 20లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి అని, మారుపేర్ల సమస్య ను పరిష్కరించాలి అని అనేకసార్లు ప్రభుత్వనికి,యాజమాన్యానికి గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో మెమొరాండంలు ఇచ్చిన కానీ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని త్వరగా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు చేపడతాం అని యాజమాన్యాన్ని హెచ్చరించారు. అదేవిధంగా ఎఐటియుసి చేస్తున్న పోరాటాలు చూసి ఆకర్షితులు అవుతున్న యువ కార్మికులు యూనియన్ లో చేరుతున్నారని ఈ రోజు పీవీకే5 లో అమన్ అనే ఫిట్టర్ నీ బ్రాంచ్ కార్యదర్శి కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సమావేశం లో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జీ వీరాస్వామి,వైస్ ప్రెసిడెంట్ కత్తర్ల రాములు,పీవీకే5 పిట్ కార్యదర్శి హుమాయూన్,ఆఫీస్ బ్యారర్స్ సందబోయినా శ్రీనివాస్, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్,సీనియర్ నాయకులు కుర్రు రమేష్, భుక్య రమేష్,సాయి పవన్, రామచందర్,కుమారకృష్ణ, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

---

# సింగరేణి కార్మికులకు 34% లాభాల వాటా

**-హర్షం వ్యక్తం చేసిన ఐఎన్ టియూసి, కాంగ్రెస్ నేతలు**
**-ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల చిత్రాలకు పాలాభిషేకం**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థలో ఐఎన్టియుసి నాయకుల కృషి ఫలితంగా కార్మికులకు ఆనందం నింపే లాభాల ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ లకు కొత్తగూడెం ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ నాయకులు, ఆళ్ల మురళి, కోనేరు సత్యనారాయణ (చిన్ని), ఐఎన్టీయూసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కార్మికులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్మిక కుటుంబాల సహకారంతో కార్మికులు కష్టపడి ప్రొడక్షన్ తేవడం వల్లనే లాభాలు సాధ్యమైనవనీ కార్మిక కుటుంబ సభ్యులకు కూడా అభినందనలు తెలియజేశారు. సింగరేణి కంపెనీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను లాభాలను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మొత్తం రూ.2360 కోట్ల లాభాల్లో 34% ను కార్మికులకు కేటాయించడం జరిగిందన్నారు. సింగరేణి లోని పర్మనెంట్ ఉద్యోగులకు రూ.802.4 కోట్లు పంపిణీ చేయనున్నారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేకంగా రూ.5,500 చొప్పున ఇవ్వనున్నారు. పెర్మనెంట్, కాంట్రాక్టు కార్మికులకు కలిపి సింగరేణి మొత్తం రూ.819 కోట్లు చెల్లించే పనిలో యాజమాన్యం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ, ట్రెజరర్, సెంట్రల్ కమిటీ మెంబర్స్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్, ఫిట్ కార్యదర్శిలు, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, డిఎల్ఆర్ కార్మికులు, ఆల్ అప్రెంటిస్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

---

# పెద్దమ్మగుడిలో వైభవంగా 4వ రోజు అమ్మవారి ఉత్సవాలు

**– శ్రీ గాయత్రీదేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) లో ఈనెల 22న ప్రారంభమైన ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్సవాలలో భాగంగా 2వ రోజున ఋత్వికులు, దేవస్థాన అర్చకులచే ఉదయం ప్రాత: కాలార్చన, శ్రీ లక్ష్మీగణపతి అనుష్టానములు, వేదపారాయణ, నవగ్రహజపములు, శ్రీ సూక్త మన్య సూక్తపారాయణములు, సప్తశతి పారాయణము, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారములు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, రుద్రహొమం నిర్వహించబడినది. ఉదయం "శ్రీలక్ష్మీ నారాయణస్వామివార్ల (అశ్వద్ధనారాయణ) కళ్యాణం" నిర్వహించారు . మధ్యాహ్నం 2 గం?ల నుండి "చండీహొమం", "లక్షకుంకుమార్చన" కార్యక్రమమం నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమాలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు శ్రీ చీకటి కార్తీక్, శ్రీ అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, సందుపట్ల రమ్య, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు, శ్రీ చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు, భూక్యా గిరిప్రసాద్ , అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**-4వ రోజు అమ్మవారు భక్తులకు "శ్రీ గాయత్రీదేవి" అలంకరణలో దర్శనమిచ్చారు**

సాయంత్రం నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ అనంతరం రాత్రి 8-00 గంటలకు 2వ రోజు డి. వీరమోహన్, పాల్వంచ వారిచే భక్తి గీతాలు, శ్రీ పంచముఖ ఆంజనేయ కళానాట్య మండలి, పాపకొల్లు వారిచే శ్రీ రామాంజనేయ యుద్ధం నాటి నిర్వహించబడును. శు క్రవారమును పురస్కరించుకొని అమ్మవారికి "అష్టోత్తర కలశాభి కలశాభిషేకము (108 కలశములు)" పూజా కార్యక్రమము నిర్వహించబడును. ఉత్సవాల్లో 5 వ రోజు అమ్మవారు "శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారము" లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**– సోములగూడెం గ్రామంలోని అమ్మవారికి సారె అందచేత**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు (దసరా)లను పురస్కరించుకుని పాల్వంచలోని సోములగూడెంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి దేవస్థానం తరపున దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్, ధర్మకర్తలు, అర్చకులు పసుపు, కుంకుమ, చీర, పూలు, వండ్లు, గాజులు ఇతరత్ర సారెగా, శ్రీ ఆంజనేయస్వామి వారికి వస్త్రములను అందజేశారు.

